

https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 139 | కర్నూలు | బుధవారం, 04 అక్టోబర్ 2023

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari


# కొవ్వొత్తులు, కాగడాల ప్రదర్శనలతో సంఘీభావం



**అమరావతి,అక్టోబర్3(శ్రీచక్ర) :**

చంద్రబాబుకు మద్దతుగా ప్రాంతం, రాష్ట్రం, ఖండం అనే తేడా లేకుండా నిరసన జ్వాలాలు రగులుతూనే ఉన్నాయి. తాజాగా చంద్రబాబుకు మద్దతుగా ఊరువాడా ఏకమై.. మద్దతు ప్రకటించారు. తమ అధినేతకు సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ, కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఇందులో స్వచ్ఛందంగా మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ పార్టీ శ్రేణులు ఆందోళనలు ఉధృతం చేశాయి. విజయవాడ పైపులు రోడ్డు కూడలిలో మహాత్ముని విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళలు కాగడాలతో నిరసన తెలిపారు. కృష్ణా జిల్లా పెనమలూరులో కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. కపిలేశ్వరపురంలో మహిళలు కాగడాలతో ర్యాలీ చేపట్టారు. గన్నవరంలోనూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. యనమలకుదురులో లైట్లు ఆపి చిన్నారులు కొవ్వొత్తులు ప్రదర్శించారు. ఎన్టీఆర్? జిల్లా నందిగామ, పెనుగంచిప్రోలు, మైలవరంలో మహిళలు కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ గుంటూరులో తెలుగుదేశం చేపట్టిన కాగడాల ర్యాలీ స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నిరసనలకు అనుమతి లేదంటూ పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, టీడీపీ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. మంగళగిరి, దుగ్గిరాల, తాడేపల్లి, తుళ్లూరు మండలాలలో తెలుగుదేశం పార్టీ నేతలు కాగడాల ర్యాలీ నిర్వహించారు. చిలువూరులో మహిళలు, చిన్నారులు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. తుళ్లూరు, మందడంలో రాజధాని రైతులు, మహిళలు కొవ్వొత్తులతో రోడ్డెక్కారు. చినకాకానిలో టీడీపీ నేతల ర్యాలీకి జనసేన కార్యకర్తలు మద్దతు తెలిపి కాగడాల ప్రదర్శించారు.బాపట్ల జిల్లా వ్యాప్తంగానూ నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. ఈపురుపాలెంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. యద్లపల్లిలో గ్రామస్తులు మొత్తం కొవ్వుతులతో నిరసన తెలిపారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో మహిళలు, చిన్నారులు ఇళ్లల్లో లైట్లు ఆపి కొవ్వుతులు ప్రదర్శించారు. నాయుడుపేటలో ఎమ్మెల్యే బాలా వీరాంజనేయ స్వామి ఇంటి ముందు కొవ్వొత్తులు, దీపాలతో నిరసన తెలిపారు. లింగంగుంటలోనూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు సంతపేటలో మాజీమంత్రి ఆనం రాంనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. చంద్రబాబుతో మేము అంటూ అనంతపురం శ్రీనగర్ కాలనీలోని సిరి బృందావన్ అపార్ట్మెంట్?లో చిన్నారులు, మహిళలు ఇళ్లలోని విద్యుత్ దీపాలు ఆర్పి కొవ్వొత్తులు వెలిగించారు. రామ్ నగర్‌లో టీడీపీ దీక్షా శిబిరం వద్ద నేతలు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. గుంతకల్లులోనూ కొవ్వొత్తుల ర్యాలీ సాగింది.అనంతపురం జేఎన్?టీయూ సమీపంలో.. అయామ్ విత్ సీబీఎన్ అనే అక్షరాలకు నిప్పు పెట్టి టీడీపీ ఎస్సీ నేతలు, టీఎన్?ఎస్?ఎఫ్? నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వైఎస్సార్? జిల్లా మైదుకూరులో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. కర్నూలు జిల్లా ఆదోనిలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర దీపాలతో నిరసన తెలిపారు. నంద్యాల శ్రీనివాస సెంటర్లో జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో మాజీ మంత్రులు ఫరూక్, ఏరాసు ప్రతాప రెడ్డి పాల్గొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ టీడీపీ కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా వేములపూడిలో టీడీపీ నేతలు మానవహారంగా ఏర్పడి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.తెలంగాణలోనూ నిరసనలు: చంద్రబాబుకు సంఘీభావంగా తెలంగాణలోనూ నిరసనలు కొనసాగాయి. హైదరాబాద్ రాయదుర్గం ఖాజాగూడలో కొవ్వొత్తులు ప్రదర్శించారు. నిజాంపేట్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సనత్ నగర్ గాంధీ విగ్రహం వద్ద నల్ల బెలూన్లతో నిరసన చేపట్టారు. సూర్యాపేట జిల్లా రామచంద్రపురంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు.

## మెనోపాజ్‌పై బాస్ ఛీప్ కామెంట్లు..!

**లండన్, అక్టోబర్ 3(శ్రీచక్ర) :**

మెనోపాజ్‌ను సాకుగా చూపుతూ సరిగా పని చేయడం లేదని కించపరిచే వ్యాఖ్యలు చేసిన బాస్ మీద కేసు పెట్టి రూ.37 లక్షల పరిహారం పొందిందో మహిళ. ఈ ఉదంతం స్కాట్లాండ్‌లో జరిగింది. కరెన్ ఫర్కార్సన్ అనే 49 ఏళ్ల మహిళ ఒక స్థానిక ఇంజనీరింగ్ సంస్థలో 1995 నుంచీ పని చేస్తోంది. మెనోపాజ్ దశ కారణంగా ఆందోళన, మెదడు ఉన్నట్టుండి మొద్దుబారడం వంటివాటి లక్షణాలతో బాధ పడుతున్నట్టు బాస్‌కు చెప్పింది. వి పరీతంగా బహిష్టు స్రావం అవుతుండటం, బయట విపరీతంగా మంచు కురుస్తుండటంతో రెండు రోజులు ఇంటి నుంచి పని చేసింది. మర్నాడు ఆఫీస్‌కు వెళ్లగానే, 'పర్లేదే, వచ్చావు' అంటూ బాస్ వ్యంగ్యంగా అన్నాడు. తన సమస్య గురించి మరోసారి వివరించినా, 'నొప్పులు, బాధలు అందరికీ ఉండేవే'అంటూ కొట్టిపారేశాడు. దాంతో ఆమె రాజీనామా చేసి కంపెనీపై కేసు పెట్టింది. తన వ్యాఖ్యల వెనుక దురుద్దేశం లేదన్న బాస్ వాదనను ట్రిబ్యునల్ కొట్టిపారేసింది. అతనిలో ఏ మాత్రమూ పశ్చాత్తాపం కనిపించడం లేదంటూ ఆక్షేపించి పరిహారం చెల్లించాలని కంపెనీని ఆదేశించింది.

## యూకేలో భారత హైకమిషన్‌కు ఖలిస్తాన్ నిరసన సెగ

**లండన్, అక్టోబర్ 3(శ్రీచక్ర) :**

బ్రిటన్‌లో ఖలిస్తానీ వేర్పాటువాద మద్దతుదారులు మరోసారి పేట్రేగిపోయారు. లండన్‌లోని భారత హైకమిషన్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఇటీవల బ్రిటన్‌లోని గ్లాస్గో పట్టణంలో గురుద్వారాలోకి భారత రాయబారి విక్రమ్ దొరైస్వామి వెళ్లకుండా ఖలిస్తానీవాదులు అడ్డుకున్న ఘటనను మరవకముందే మళ్లీ అలాంటి నిరసన కార్యక్రమానికి బ్రిటన్ వేదికగా మారింది. సోమవారం లండన్‌లో ఈ ఘటన జరిగింది. హై కమిషన్ కార్యాలయం ముందే ఆందోళన చేశారు. దీంతో భద్రతా సిబ్బంది రంగంలోకి దిగి వారిని నియంత్రించారు. మరోవైపు, దొరైస్వామిని అడ్డుకోవడాన్ని ఖండిస్తూ సదరు గురుద్వారా ప్రకటన విడుదల చేసింది.

## కాపులేమైనా పట్టం కట్టారా..?

పవన్ కళ్యాణ్‌కు కాపుల గురించి ఏం తెలుసు?

మంత్రి కొట్టు సత్యనారాయణ ఆగ్రహం

కాపుల పరువు తీయవద్దు అంటూ పవన్‌కు విజ్ఞప్తి

**అమరావతి,అక్టోబర్3(శ్రీచక్ర) :**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి కొట్టు సత్యనారాయణ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాళ్లు కౌరవులు అని పవన్ అంటున్నాడు..కానీ, వైఎస్ జగన్ వెనుక ఎవరున్నారు? అని ప్రశ్నించారు.. కౌరవ సేన అంత చంద్రబాబు నాయుడు వెనుకే ఉందని వ్యాఖ్యానించిన ఆయన.. పవన్ కల్యాణ్‌కు కాపుల గురించి ఏం తెలుసు? అంటూ మండిపడ్డారు.. పవన్ తీసుకునే తింగరి నిర్ణయాలను కాపులు అందరూ సమర్థించాలని అనుకుంటున్నాడు.. కానీ, కాపులం ఏమైనా పవన్ కల్యాణ్‌కు పట్టం కట్టామా..? అంటూ నిలదీశారు. మరోవైపు.. కాపుల పరువు తీయవద్దు అంటూ పవన్‌కు విజ్ఞప్తి చేశారు.. కాపు పెద్దలను కూర్చో బెట్టి చంద్రబాబుకు మద్దతు ఇద్దాం, అవినీతిపరుడితో పొత్తు పెట్టుకుందాం అని చెప్పాడా? అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు మంత్రి కొట్టు సత్యనారాయణ. మరోవైపు, పవన్ కల్యాణ్ కి డబ్బు తప్ప వేరే ఆలోచన లేదంటూ గతంలోనే మంత్రి కొట్టు సంచలన ఆరోపణలు చేసిన విషయం విదితమే.. కాపు జాతిని పవన్ తాకట్టు పెట్టేశారని మండిపడ్డ ఆయన.. అమరావతి ల్యాండ్ స్కామ్ లో పవన్ కల్యాణ్ కి కూడా వాటా ఉందని ఆరోపణలు చేశారు.. దేశం యావత్తు కోడై కూస్తుంది.. పవన్ ప్యాకేజీలకి అమ్ముడుపోతున్నారని.. నేను పవర్ స్టార్ కదా నన్ను ప్యాకేజీ స్టార్ అని అంటున్నారేంటని ఆలోచన, బుద్ధి ఉందా అని అడుగుతున్నా? చంద్రబాబుని లోపల వేస్తే సొంత కొడుకు హాయిగా ఉన్నాడు, దత్త కొడుకు రోడ్డు మీద పడుకున్నాడు.. చంద్రబాబు కలిసి పవన్‌కల్యాణ్.. వైఎస్ జగన్ కు మా తడాఖా చూపిస్తామన్నారరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే.

## ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుపై హైకోర్టులో విచారణ

విచారణను అక్టోబరు 10కి వాయిదా వేయాలని ఆదేశాలు

**అమరావతి,అక్టోబర్3(శ్రీచక్ర) :**

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ సీఐడీ విచారణను అక్టోబరు 10కి వాయిదా వేయాలని ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో లోకేశ్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. సీఐడీ ఇచ్చిన 41ఏ నోటీసులో నిబంధనలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ లోకేశ్ లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. లోకేశ్ తరఫున పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. హెరిటేజ్ సంస్థలో లోకేశ్ షేర్ హోల్డర్ అని, ఆయనకు తీర్మానాలు ఇవ్వాలన్నా, బ్యాంకు ఖాతా పుస్తకాలు ఇవ్వాలన్నా కంపెనీ ప్రొసీజర్ ఉంటుందని కోర్టుకు వివరించారు. లోకేశ్‌ను ఇవి అడగడం సమంజసం కాదని ఆయన న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. తాము డాక్యుమెంట్లపై ఒత్తిడి చేయబోమని, బుధవారమే విచారణకు హాజరు కావాలని సీఐడీ తరఫు న్యాయవాదులు కోరారు. దీనిపై స్పందించిన పోసాని అంత తొందరేముందని ప్రశ్నించారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం అక్టోబరు 10న సీఐడీ విచారణకు లోకేశ్ హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. అమరావతి రింగ్‌రోడ్డు కేసులో బుధవారం విచారణకు రావాలని లోకేశ్‌కు సీఐడీ నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.



## అధిష్టానమే పొత్తుల విషయం చూసుకుంటుంది

- **ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు**

**అమరావతి,అక్టోబర్3(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్‌లో జనసేన-బీజేపీ పొత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి.. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబును కలిసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్.. ఆ తర్వాత టీడీపీ-జనసేన కలిసి ముందుకు వెళ్తాయని ప్రకటించారు.. ఇదే సమయంలో.. ఇప్పటికే బీజేపీ-జనసేన మధ్య పొత్తు ఉంది.. ఇప్పుడు టీడీపీ, జనసేనతో బీజేపీ కలిసి వస్తుందా? లేదా? అనేది వారే తేల్చేకోవాలని పేర్కొన్నారు..

## ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో కంపించిన భూమి

- **6.2 తీవ్రతతో సంభవించిన భూకంపం**

**న్యూఢిల్లీ,అక్టోబర్3(శ్రీచక్ర) :**

ఉత్తరభారతాన్ని భూ ప్రకంపనలు వణికించాయి. ఢిల్లీ పరిసర ప్రాంతాలు వణికిపోయాయి.. భూకంపం బలమైన ప్రకంపనలను అనుభవించారని మీకు తెలియజేద్దాం, అయితే కార్యాలయాలలో కూడా ఫ్యాన్లు, లైట్లు వణుకుతున్నట్లు కనిపించాయి. ఢిల్లీతో పాటు హర్యానా,ఉత్తరప్రదేశ్.పంజాబ్‌లో కూడా భూమి కంపించింది. చాలామంది జనం భయంతో పరుగులు పెట్టారు. నేపాల్‌లో 6.2 తీవ్రతతో సంభవించిన భూకంపం తర్వాత మంగళవారం ఢిల్లీ , ఎన్‌సిఆర్ ప్రాంతంలో బలమైన ప్రకంపనలు సంభవించాయి. మధ్యాహ్నం 2.20 గంటలకు 4.2 తీవ్రతతో మొదటి భూకంపం సంభవించిన తరువాత, దేశంలో వేగంగా సంభవించిన రెండవ భూకంపం ఇది. భూకంప బలమైన ప్రకంపనలను అనుభవించారు, అయితే కార్యాలయాలలో కూడా ఫ్యాన్లు, లైట్లు వణుకుతున్నట్లు కనిపించాయి. నోయిడాలో 10 నుంచి 15 సెకన్ల పాటు నిరంతరంగా భూకంపం సంభవించింది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో, బరేలీలో కూడా భూకంపం సంభవించింది. నెదర్లాండ్స్‌కు చెందిన ఫ్రాంక్ హూగర్‌బీట్స్ అనే శాస్త్రవేత్త సోమవారం (అక్టోబర్ 2) పాకిస్థాన్‌లో భూకంపం సంభవించవచ్చుని అంచనా వేసినప్పటికీ.. భారతదేశంలో ప్రకంపనలు రావడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ సంవత్సరం ప్రారంభంలో టర్కీ, సిరియాలో వచ్చిన భూ ప్రకంపనలను ఫ్రాంక్ హూగర్‌బీట్స్ ముందే అంచనా వేశారు. భూకంప కోణం నుండి చాలా సున్నితంగా ఉండే జోన్-5లో ఢిల్లీ పరిగణించబడుతుంది. భూకంపం రావడంతో ఇళ్ల నుంచి జనం భయంతో పరుగులు పెట్టారు. సౌత్ ఢిల్లీలోని ఓ కాలేజీకి చెందిన విద్యార్థి క్లాస్ బ్లాక్ బోర్డ్ పగిలిపోయిందని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఢిల్లీలో కూడా బలమైన భూకంపం వచ్చినట్లు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. మీరందరూ క్షేమంగా ఉన్నారని ఆశిస్తున్నాను.


# జర్నలిస్టుల ఇళ్లలో సోదాలు!

ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు భారీగా స్వాధీనం

**న్యూఢిల్లీ,అక్టోబర్3(శ్రీచక్ర) :**

ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్ క్లిక్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ న్యూస్ పోర్టల్‌కు చైనా నుంచి భారీగా నిధులు అందుతున్నాయంటూ ఇటీవలే వచ్చిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. దీనిపై ఈ ఏడాది ఆగస్టు 17న యూఏపీఏలోని యాంటీ టెర్రర్ లా, అన్‌లాఫుల్ యాక్టివిటీస్ చట్టం కింద కేసులు నమోదయ్యాయి. ఈ ఆరోపణలపై తాజాగా ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీనిలో భాగంగా పలువురు జర్నలిస్టుల ఇళ్లలో సోదాలు జరిపారు. న్యూస్‌క్లిక్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తోన్న పలువురు ఉద్యోగులు, జర్నలిస్టుల ఇళ్లలో ఈ రోజు (అక్టోబర్ 3) ఉదయం ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ విభాగం అధికారులు సోదాలు చేపట్టారు. అలాగే స్థానికంగా ఉన్న న్యూస్‌క్లిక్ కార్యాలయంతో పాటు ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్ సహా ఏకకాలంలో దాదాపు 100 ప్రదేశాల్లో దాడులు చేశారు. ఈ దాడుల్లోపెద్ద ఎత్తున ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లను ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే హార్డ్ డిస్క్‌లు కూడా పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరెట్ (%జుఱ%) షేర్ చేసిన ఇన్‌పుట్‌ల ఆధారంగా సోదాలు చేశారు.న్యూస్‌క్లిక్‌తో సంబంధం ఉన్న కొంతమంది జర్నలిస్టులను లోధీ రోడ్ స్పెషల్ సెల్ కార్యాలయానికి తీసుకువచ్చారని, అయితే ఇంతవరకూ ఎవరినీ అరెస్ట్ చేయలేదని అధికారులు తెలిపారు. న్యూస్‌క్లిక్‌లోని జర్నలిస్టుల్లో ఒకరైన అభిసార్ శర్మ మాట్లాడుతూ.. ఢిల్లీ పోలీసులు తన ఇంటికి వచ్చి ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ వారు విచారించిన కొంతమంది న్యూస్‌క్లిక్ జర్నలిస్టులను 25 రకాల ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. షాహీన్ బాగ్ నిరసనలు, రైతుల నిరసనలు, ఈశాన్య నిరసనలు, వారి విదేశీ ప్రయాణ వివరాలకు సంబంధించిన ప్రశ్నలు అధికారులు అడిగారు. న్యూస్‌క్లిక్‌కు ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అధికారిక నివాసంలో కూడా ఢిల్లీ పోలీసులు సోదాలు నిర్వహించారు. అలాగే సీపీఎం ఉద్యోగి నారాయణ ఇంటిపై కూడా దాడి జరిగింది. నారాయణ్ కొడుకు న్యూస్ క్లిక్‌లో ఉద్యోగి కావడంతో అతని ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయితే వారు దేని విషయమై దర్యాప్తు చేస్తున్నారో తమకు తెలియదని, ఇది మీడియా దృష్టిని ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నమని, దీని వెనుక ఉన్న కారణాన్ని దేశం తెలుసుకోవాలంటూ సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. కాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మూడేళ్ల దర్యాప్తులో రూ. 38.05 కోట్ల మేరకు విదేశీ నిధులను న్యూస్‌క్లిక్ సేకరించినట్లు వెల్లడైంది. అమెరికన్ మిలియనీర్ నెవిల్లే రాయ్ సింఘమ్ తరపున న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి భారీగా నిధులు అందినట్లు ఈడీ ధర్యాప్తులో బయటపడింది. నెవిల్లే చైనా కమ్యూనిస్ట్ పార్టీ (%బూజ%)తో సంబంధాలు కలిగి ఉన్నారని ఆరోపించారు. దీంతో ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలోనే న్యూస్‌క్లిక్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసి ఈ మేరకు దర్యాప్తు చేపడుతోంది.

# మళ్లీ ఓబీసీలు కేంద్రంగా దేశ రాజకీయాలు!



దేశ రాజకీయాలలో కులం పాత్ర ఏ స్థాయిలో ఉంటుందో తెలియంది కాదు. 1990 నుంచి దేశంలో మండల్ రాజకీయాలు ప్రారంభమయ్యాయి. దాదాపు పాతికేళ్ల పాటు కేవలం కులం చుట్టే దేశ రాజకీయాలు నడిచాయి. ముఖ్యంగా ఓబీసీ ఓటర్లు రాజకీయాలను శాసిస్తూ వచ్చారు. అయితే ఆ తరువాత కుల రాజకీయాల స్థానాన్ని హిందుత్వ రాజకీయం ఆక్రమించింది. 2014 లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి హిందుత్వ రాజకీయాలు ఉచ్ఛ స్థాయికి చేరాయి. అయితే ఇప్పుడు బీహార్ లో జరిగిన కులగణన తో మళ్లీ దేశంలో కుల రాజకీయాలు కేంద్ర స్థానంలోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కులం, ఓబీసీ రిజర్వేషన్లే ప్రధాన అంశంగా మారవచ్చు. సోమవారం విడుదలైన బీహార్ కులగణన నివేదిక అనేక ఆసక్తికరమైన అంశాలను తెలియజేసింది. ఈ నివేదిక, రాష్ట్ర జనాభాలో ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసి)లు, అత్యంత వెనుకబడిన తరగతులు (ఇబిసి)లు కలిసి 63 శాతానికి పైగా ఉన్నారని, ఎస్సీలు 19 శాతం దాకా ఉన్నారని తేల్చింది. ఈ తాజా నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం ఒబిసిలు 27.13 శాతం, ఇబిసిలు 36.01 శాతం ఉన్నారు. యాదవ, కుర్మి, కుష్వాహ తదితర కులాలను ఒబిసి కేటగిరి కింద సర్వేలో నమోదు చేశారు. ఎస్సిలు 19.65శాతం ఉండగా, ఎస్టిలు 1.68 శాతం ఉన్నారు. జనరల్ లేదా అగ్ర కులాలకు చెందిన జనాభా 15.52 శాతంగా ఉన్నారు. కులాలవారీగా చూస్తే యాదవులు అధికంగా ఉన్నారు. రాష్ట్ర మొత్తం జనాభాలో వీరు 14.26 శాతంగా ఉన్నారు. ఆర్జేడీకి కోర్ ఓటు బ్యాంక్‌గా వీరిని సాధారణంగా పరిగణిస్తారు. కుష్వులు 4.21, కుర్మీలు 2.87 శాతం ఉన్నారు. అగ్ర కులాల్లో బ్రాహ్మిణులు అధికంగా ఉన్నారు. బీహార్ మొత్తం జనాభాలో వీరిది 3.6 శాతం. రాజ్‌పుత్‌లు 3.15 శాతం, భూమిహార్లు 2.86 శాతం ఉన్నారు. నివేదిక ఆధారంగా అన్ని తరగతుల ప్రజల అభ్యున్నతికి, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు తగు ప్రణాళికలు రూపొందిస్తామని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ చెప్పారు. ఇక ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఈ సందర్భాన్ని 'చారిత్మాక్ర క్షణం'గా అభివర్ణించారు. బీహార్ ఇప్పుడు ఒక గీతను గీసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన చెప్పారు. ఇక ఇటీవల కొంతకాలంగా ఓబీసీ ల కోసం బలంగా గొంతు వినిపిస్తున్న కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ఈ కుల గణన నివేదికను స్వాగతించారు. బిసి, ఎస్సీ, ఎస్టీలు మొత్తంగా కలిపి 88 శాతం అంటే మూడింట రెండొంతులకు పైగా ఉన్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో 90 మంది సెక్రటరీలు ఉంటే వారిలో బిసిలు కేవలం ముగ్గురే ఉన్నారని కేంద్ర బ్జడెట్‌లో వీరికి 5 శాతం నిధులు మాత్రమే కేటాయించారని రాహుల్ అన్నారు. ఈ రీత్యా కులగణన ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఆయన చెప్పారు. సర్వేలో కేవలం కులం గురించి మాత్రమే కాకుండా సామాజిక- ఆర్థిక సూచికలకు చెందిన 17 ప్రశ్నలు కూడా ఉన్నాయి. సర్వేలో పేర్కొన్న 214 కులాలకు వేర్వేరుగా ప్రత్యేక కోడ్‌లను కేటాయించారు. ఈ ఏడాది జనవరి 7న బీహార్ ప్రభుత్వం ఈ సర్వేను ప్రారంభించింది. ఈ ఆగస్టుతో పూర్తయింది. ఈ సర్వేకు వ్యతిరేకంగా బీహార్ హైకోర్టులో పిటీషన్ కూడా దాఖలయింది. అయితే, ఆ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. రాష్ట్రంలోని 38 జిల్లాలోనూ ఈ సర్వేను నిర్వహించారు. ఈ పక్రియలో సుమారు 2.64 లక్షల మంది ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు. 2.90 కోట్ల నమోదిత కుటుంబాల వివరాలను సేకరించారు. కేంద్ర ప్రభుత్వం 2011లో సామాజిక- ఆర్థిక- కుల గణన (ఎస్ఇసిసి 2011) పేరుతో కులాల వివరాలను సేకరించింది. అయితే ఈ సమాచారాన్ని బయటకు వెల్లడించకుండా తొక్కిపట్టింది. కోవిడ్ వల్ల ఆలస్యమైన 2021 జనాభా లెక్కల సేకరణలో కుల గణన చేపట్టాలని అన్ని ప్రతిపక్ష పార్టీలు చేసిన డిమాండ్‌ను మోడీ ప్రభుత్వం మొండిగా తిరస్కరిస్తున్నది. ఎందుకంటే, దేశంలో రిజర్వేషన్ల అమలుతో పాటూ, సంక్షేమ పథకాల అమల్లో కులానిది కీలక పాత్ర. స్వతంత్ర్యం వచ్చినప్పటి జనాభా ప్రకారమే ఇప్పటికీ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఇక బీసీల రిజర్వేషన్లు రాష్ట్రానికో రకంగా ఉన్నాయి. అవి ఆయా రాష్ట్రాలు చేపట్టిన సర్వేల ఆధారంగా ఉంటాయి. ఎస్సీ ఎస్టీలకు వారి పూర్తి జనాభాకు తగిన నిష్పత్తిల్లో రిజర్వేషన్లు ఇస్తే, బీసీలకు మాత్రం వారి జనాభాలో సగం నిష్పత్తికే రిజర్వేషన్ ఇస్తున్నారని ఆరోపణ. మండల్ కమిషన్ అంచనా ప్రకారం దేశంలో బీసీలు 52 శాతం ఉంటే వారికి 27 శాతం రిజర్వేషన్ ఉంది. ఇక ఓసీల జనాభా చాలా తక్కువ ఉన్నప్పటికీ వారిపై ఏ సర్వే లేకుండానే నేరుగా ఎస్టీల కంటే ఎక్కువగా 10 శాతం రిజర్వేషన్ ఇచ్చారు. మిగతా కులాలకు రిజర్వేషన్ ఇవ్వాలంటే ఏళ్ల పాటూ అధ్యయనం చేసే ప్రభుత్వాలు, ఓసీ రిజర్వేషన్ విషయంలో ఏ అధ్యయనమూ లేకుండానే రిజర్వేషన్ ఇచ్చిందనే విమర్శ ఉంది. అసలు ఏ కులం స్థితి ఏంటి? ఆయా కులాల్లో పేదల శాతం ఎంత? ఏ కులం వారు ఏ ప్రాంతంలో ఏ ఆర్థిక స్థితిలో ఉన్నారో తెలిస్తే అప్పుడు దానికి తగ్గట్టు రిజర్వేషన్ల అంశంతో పాటూ సంక్షేమ పథకాల అమల్లోనూ మార్పు ఉంటుంది. స్వతంత్రం వచ్చిన నాటికి బీసీలకు రిజర్వేషన్ లేదు. కేంద్ర స్థాయిలో 1980లో మండల్ కమిషన్ నివేదిక తరువాత వారికి రిజర్వేషన్ వచ్చింది. అప్పట్లో మండల్ కమిషన్ దేశవ్యాప్తంగా ఉన్న 3,743 కులాలను బీసీ కులాలుగా తేల్చింది. దేశ జనాభాలో దాదాపు 52 శాతం బీసీలుగా అప్పుడు తేలింది. కానీ వారికి అందులో దాదాపు సగం అంటే, 27 శాతం రిజర్వేషన్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ లిస్టులో దేశవ్యాప్తంగా 2,479 కులాలు ఉన్నాయి. కేంద్రం కాకుండా కేవలం రాష్ట్రాల స్థాయిలో బీసీ రిజర్వేషన్లు తీసుకునే కులాలు మొత్తం 3,150 ఉన్నాయి. అప్పట్లో బీసీల రిజర్వేషన్ ను బీజేపీ, దాని సైద్ధాంతిక సంస్థలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అప్పట్లో 'మండల్ వర్సెస్ కమండల్' అంటూ దీనిని వర్ణించేవారు. మండల్ కమిషన్ నుంచీ ఇప్పటి వరకూ బీసీ రిజర్వేషన్లపై ఎప్పుడూ ఏదో రచ్చ జరుగుతూనే ఉంది. ముఖ్యంగా చట్టసభల్లో అంటే అసెంబ్లీ, పార్లమెంటుల్లో ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ ఉంది. బీసీలకు లేదు. ఇది ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న డిమాండ్. అసెంబ్లీ, పార్లమెంటుల్లో జనాభాకు తగ్గట్టు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్న బీసీలకు ఇది చిరకాల స్వప్నం. ఈ నేపథ్యంలో బీహార్‌లో జరిగిన కులగణన రాబోవు రోజులలో దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు!!

# భారత్ ఖాతాలో మరో స్వర్ణం

**న్యూఢిల్లీ,అక్టోబర్3(శ్రీచక్ర) :**

2023 ఆసియా గేమ్స్?లో భారత అథ్లెట్లు సత్తా చాటుతున్నారు. మంగళవారం 5000 మీటర్ల మహిళల రేస్‌లో భారత అథ్లెట్ పారుల్ చౌదరి స్వర్ణ పతకం దక్కించుకుంది. దీంతో భారత్ ఖాతాలో 14వ గోల్డ్ మెడల్ వచ్చిచేరింది. ఇక సోమవారం నాటి పోటీల్లో పారుల్ 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్‌లో సిల్వర్? మెడల్ నెగ్గింది. మరోవైపు 800 మీటర్ల పురుషుల రేస్?లో భారత క్రీడాకారులు మహమ్మద్ అఫ్జల్, అలాగే డెకత్లాన్?లో తేజస్విన్ శంకర్ సిల్వర్ మెడల్స్? సాధించారు. ఇక 400 మీటర్ల హర్డిల్స్‌లో విత్య రామ్‌రాజ్, పురుషుల ట్రిపుల్ జంపింగ్?లో ప్రవీణ్ చిత్రవేల్? కాంస్య పతకాలు దక్కించుకున్నారు.

# సినీ ఇండస్ట్రీలో మరో విషాదం

## నిర్మాత వీఏ దురై కన్నుమూత!

**చెన్నై,అక్టోబర్3(శ్రీచక్ర) :**

గత కొంతకాలంగా సినీ పరిశ్రమను వరుస విషాదాలు వెంటాడుతున్నాయి. ఇటీవల కాలంలో పలువురు సినీ ప్రముఖులు ఒకరి వెంట ఒకరు మరణించడంతో ఇండస్ట్రీలో తీవ్ర విషాదం నెలకొంది. ఇటీవల హీరో విజయ్ ఆంటోనీ కూతురు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ విషాద ఘటన మరిచిపోకముందే తాజాగా మరో స్టార్ నిర్మాత కన్నుమూశారు. తమిళంలో సేతు, బాబా, శివపుత్రుడు, గజేంద్ర వంటి ఎన్నో సూపర్ హిట్ లను నిర్మించిన నిర్మాత వీఏ దురై (69) సోమవారం రాత్రి (అక్టోబర్ 2) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన చెన్నైలోని వలసరవాక్‌లోని ఆయన నివాసంలో తుది శ్వాస విడిచారు. ప్రొడ్యూసర్ వీఏ దురై మరణంతో సినీ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. గజేంద్ర తర్వాత వీఏ దురై లకు దూరమయ్యారు. గత కొంతకాలంగా డయాబెటిస్‌తో బాధపడున్నారు. ఈ క్రమంలో ఆయనకు కొన్ని నెలల క్రితం కాలు తీసేయవల్సి వచ్చింది. శస్త్ర చికిత్స అనంతరం ఆయన ఆరోగ్యం మరింత క్షీణించింది. వేగంగా బరువు తగ్గిపోయి, బక్కచిక్కి గుర్తుపట్టలేనంతగా మరిపోయారు. మందుల ఖర్చులకు కూడా డబ్బులేక అవస్థపడ్డారు. ఈ క్రమంలో కొన్ని నెలల క్రితం తాను కష్టాల్లో ఉన్నానని, ఆర్థికంగా ఆదుకోవాలని ఓ వీడియో కూడా రిలీజ్ చేశారు. అప్పట్లో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో హీరో సూర్యతోపాటు పలువురు తమిళ సినీ ప్రముఖులు సహాయం చేశారు కూడా. హీరో సూర్య రూ.2 లక్షలు, నిర్మాత కరుణాస్ రూ.50 వేలు, రజనీకాంత్ , రాఘవ లారెన్స్ , విక్రమ్ ఆర్థికసాయం అందించారు. చివరిదశలో చికిత్సకు సరిపడా డబ్బులు లేక ఆయన మరణించారని సమాచారం. స్టార్ ప్రొడ్యూజర్ వీఏ దురై కెరీర్‌లో ఎన్నో హిట్ లను నిర్మించారు. నిర్మాతగా బాబా, పితామగన్, లవ్లీ, గజేంద్ర వంటి చిత్రాలను వీఏ దురై నిర్మించారు. ఇందులో విక్రమ్, సూర్య నటించిన 'శివ పుత్రుడు' బ్లాక్ బాస్టర్ హిట్ కొట్టింది. ఆయన చివరి గజేంద్ర. ఈ తర్వాత ఆయన చిత్ర పరిశ్రమకు దూరం అయ్యారు.

# అక్టోబర్ 12న కోడుమూరులో జరిగే బహుజన గర్జనను జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్షుడు జైరాజ్ బీఎస్పీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జీ వనుమన్న
- బీఎస్పీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జీ గాడి అరుణ్ కుమార్ పిలుపు



**కర్నూలు, శ్రీచక్ర**

స్థానిక కర్నూలు నగరంలోని పాతబస్తీలో అంబేద్కర్ విగ్రహం దగ్గర బహుజన గర్జన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అక్టోబర్ 12న కోడుమూరులో జరిగే బహుజన గర్జన సభను విజయవంతం చేయాలని జిల్లాలోని నలుమూలల నుండి భారీ ఎత్తున నాయకులను కార్యకర్తలను తరలించి సభను జయప్రదం చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు జయరాజ్, జిల్లా ఇన్చార్జి హనుమన్న, జిల్లా ఇంచార్జ్ మరియు కర్నూలు అసెంబ్లీ ఇంఛార్జి గాడి అరుణ్ కుమార్, జిల్లా ట్రెజరర్ సలీం భాష, కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షులు కే మధుకర్, నగర అధ్యక్షులు షేక్ సాదిక్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లె రవికాంత్, సీనియర్ నాయకులు చంద్రమౌళి, దేవన్న, రామాంజనేయులు, సవరన్న, కేశన్న తదితరులు పాల్గొన్నారు.

# దుమారం రేపిన మధ్యప్రదేశ్ అత్యాచార ఘటన..

## నిందితుడి ఇల్లు కూల్చివేసిన అధికారులు

**మధ్యప్రదేశ్,అక్టోబర్3(శ్రీచక్ర) :**

మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో సభ్యసమాజం తలదించుకనే రీతిలో ఓ బాలికపై అత్యాచారం జరిగిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం ఈ దారుణమైన అత్యాచార ఘటనకు సంబంధించి పోలీసుల దర్యాప్తు కొనసాగుతుంది. ఈ కేసులో ప్రధాన నిందుతుడైనటువంటి భరత్ సోని ప్రస్తుతం జైల్లో ఉన్నాడు. అయితే ఈ ఘటనను అధికారులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఉజ్జయినిలోని అతడి ఇంటిని కూల్చివేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అంతేకాదు అతడి ఇల్లు ఇది అక్రమ కట్టడమని చెబుతున్నారు. అలాగే భరత్ సోని కుటుంబ సభ్యులు కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో నివాసముంటున్నారని గుర్తించినట్లు ఉజ్జయిని మున్సిపల్ కమిషనర్ రోషన్ సింగ్ వెల్లడించారు. అందుకోసమే వాళ్ల ఇంటిని కూల్చివేయాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. వారు నివాసముంటున్నటువంటి భూమి ప్రభుత్వానికి చెందినదని.. అందువల్ల ఇంటిని కూల్చివేసేందుకు వాళ్లకు ఎలాంటి నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.రాష్ట్ర పోలీసులతో కలిసి బుధవారం నాడు అక్రమంగా నిర్మించినటువంటి ఆ ఇంటిని కూల్చివేయనున్నామని ఆ మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. అత్యాచారానికి గురైనటువంటి ఆ బాలిక రక్తంతో.. అర్థనగ్నంగా వీధులో సాయం కోసం తిరిగిన దృశ్యాలు సెప్టెంబర్ 26న వెలుగులోకి వచ్చాయి. అంతేకాదు ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. ఈ బాలికి జరిగిన దారుణం పట్ల నెటీజన్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. అంతేకాదు అలాంటి స్థితిలో ఉన్న ఆ బాలికను స్థానికులు పట్టించుకోనందుకు కూడా తీవ్రంగా విమర్శలు చేశారు. దాదాపు రెండు రెండు గంటల పాటుగా ఆమె వందల ఇళ్లు, డాబాలు, అలాగే టోల్ బుత్‌ల మీదుగా వెళ్లిన కూడా ఎవరూ సాయం చేసేందుకు ముందుకు రాలేదు. దీంతో చివరికి ఓ ఆలయ పూజారి ముందుకొచ్చి పోలీసులకు సమాచారం అందజేశాడు.అయితే ఆ బాలిక అలా వీధుల్లో తిరిగిన దృశ్యాలు పోలీసుల దృష్టికి వెళ్లడంతో వారు రంగంలోకి దిగారు. వెంటనే ఈ ఘటనపై విచారణ చేపట్టారు. అలాగే వందలమందిని విచారించారు. అలాగే దాదాపు 700 కెమెరాల్లో రికార్డైన దృశ్యాలను కూడా విశ్లేషించారు. ఆ తర్వాత ఆ తర్వాత ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నటువంటి భారత్ సోనీని ప్రధాన నిందితుడిగా గుర్తించి అరెస్టు చేశారు. అతడ్ని విచారణ చేస్తూ ఆధారాల సేకరణ కోసం ఘటనాస్థలానికి తీసుకెళ్లారు. అయితే అతడు అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. కానీ పోలీసులు వెంటనే స్పందించి అతడ్ని నిర్బంధించారు. అంతేకాదు అతడికి మరణ శిక్ష వేయాలంటూ కూడా డిమాండ్లు వస్తున్నాయి. ఇదిలా ఉండగా.. మధ్యప్రదేశ్ ఎన్నికలు కూడా దగ్గరపడుతున్నాయి. ఇలాంటి తరుణంలో ఈ ఘటన రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. అలాగే ఈ ఘటన ఇప్పుడు రాజకీయంగా కూడా తీవ్ర దుమారం రేపుతోంది.

# కొడుకు ప్రాణాలు తీసిన తల్లి ఫోను మోజు!

**టెక్సాస్ సిటీ, అక్టోబర్ 3(శ్రీచక్ర) :**

అమెరికాలోని టెక్సాస్‌లో గల ఒక వాటర్‌పార్క్‌లో మూడేళ్ల బాలుడు మునిగి మృతి చెందాడు. ఆ బాలుని తల్లి గంటల తరబడి ఫోన్‌లో మునిగిపోయి ఉండటమే ఈ ఘటనకు కారణమని టెక్సాస్ పోలీసులు పేర్కొన్నారు. దిన్యూయార్క్ పోస్ట్‌తో ఆమె తరపు న్యాయవాది మాట్లాడుతూ లైఫ్‌గార్డులు శ్రద్ధ వహించకపోవడమే దీనికి కారణమని గతంలో ఆరోపించారు. ఎల్ పాసోలోని క్యాంప్ కోహెన్ వాటర్ పార్కులో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుని తల్లి జెస్సికా వీవర్ (35) నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమనే ఆరోపణలు వినిపించాయి. కాగా ఆమె తన ఏకైక సంతానం ఆంథోనీ లియో మాలావే మృతికి అక్కడి లైఫ్‌గార్డుల నిర్లక్ష్యమే కారణమంటూ కోర్టును ఆశ్రయించారు. ఎల్ పాసో టైమ్స్ తెలిపిన వివరాల ప్రకారం గతమే నెలలో కోహెన్ వాటర్ పార్కులో బాలుడు మృతి చెందడానికి ఆ బాలుని తల్లే కారణమని పలువురు ప్రత్యక్ష సాక్షులు విచారణలో వెల్లడించారు. ఈ కేసులో ఆమెను గత ఆగష్టు 30న ఇండియానాలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోర్టులో విచారణ అనంతరం ఆమె దోషిగా తేలడంతో సెప్టెంబరు 22న ఆమెను ఎల్ పాసో కౌంటీ జైలుకు తరలించారు. అయితే ఆ తరువాత ఆమెను లక్ష డాలర్ల ష్యూరిటీ బాండ్‌పై విడుదల చేసినట్లు ఆ వార్తా సంస్థ తెలిపింది. సంఘటన జరిగిన సమయంలో పార్క్‌లో విధులు నిర్వహిస్తున్న 18 మంది లైఫ్‌గార్డ్‌లలో ఒకరు, కొలనులోని నాలుగు అడుగుల లోతులో మునిగిన మూడు సంవత్సరాల చిన్నారిని బయటకు తీశారు. స్విమ్మింగ్ సమయంలో ఉపయోగించే రక్షణ పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఆ బాలుడు లైఫ్ వెస్ట్ ధరించలేదు. క్యాంప్ కోహెన్ వద్ద ఏర్పాటు చేసిన బోర్డులలో ఆరేళ్లలోపు పిల్లలు ఈత కొట్టే సందర్భంలో వారి తల్లిదండ్రులు వారిని పర్యవేక్షించాలని రాసివుంది. కాగా ప్రత్యక్ష సాక్షి అయిన ఒక మహిళ ఆ బాలుని తల్లి వీవర్ ఘటన జరిగిన సమయంలో గంటల తరబడి పోనులో మునిగిపోయి ఉందని తెలిపారు. పైగా పిల్లాడిని పట్టించుకోకుండా, అక్కడి దృశ్యాలకు ఫోటో తీయడంలో మునిగిపోయిందని తెలిపారు. పిల్లవాడిని నీటిలో నుండి బయటకు తీయడానికి ఏడు నిమిషాల ముందువరకూ ఆ మహిళ తన ఫోన్‌లో నిమగ్నమై, పాటను ప్లే చేస్తూ, హాయగా విశ్రాంతి తీసుకున్నదని మరో సాక్షి తెలిపారు.

# కోవిడ్-19 టీకా సృష్టికర్తలకు నోబెల్ ప్రైజ్

**స్టాక్‌హోమ్, అక్టోబర్ 3(శ్రీచక్ర) :**

కోవిడ్-19 నియంత్రణ కోసం ఎంఆర్ఎన్ఏ (మెసెంజర్ రైబోన్యూక్లియిక్ యాసిడ్) వ్యాక్సిన్ల అభివృద్ధికి తమ పరిశోధనల ద్వారా తోడ్పాటునందించిన ఇద్దరు శాస్త్రవేత్తలకు ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతి లభించింది. హంగేరికి చెందిన కాటలిన్ కరికో, అమెరికన్ డ్రూ వీజ్‌మన్‌కు ఈ ఏడాది వైద్యరంగంలో నోబెల్ ప్రైజ్‌ను స్వీడన్‌లోని నోబెల్ కమిటీ ప్రకటించింది. న్యూక్లియోసైడ్ బేస్ మాడిఫికేషన్లలో వీరిద్దరూ చేసిన నూతన ఆవిష్కరణలు ఎంఆర్ఎన్ఏ టీకాల అభివృద్ధికి దోహదపడ్డాయి. కాటలిన్ కరికో, డ్రూ వీజ్‌మన్ పరిశోధనలతో రెండు ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లకు ఆమోదం లభించిందని, ఈ వ్యాక్సిన్లు కోట్లాది మంది ప్రాణాలను కాపాడాయని నోబెల్ కమిటీ వెల్లడించింది. మన శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థ పట్ల ఎంఆర్ఎన్ఏ ఎలా ప్రతిస్పందిస్తున్న దానిపై వీరిద్దరి పరిశోధన మన అవగాహనను పూర్తిగా మార్చివేసిందని పేర్కొంది. కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి గాను ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్ల అభివృద్ధి చేయడానికి సహాయపడే న్యూక్లియోసైడ్ బేస్‌కు సంబంధించిన ఆవిష్కరణలకు వీరిని నోబెల్‌తో సత్కరించనున్నట్లు తెలియజేసింది. ఇదిలా ఉండగా, భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని మంగళవారం, బుధవారం రసాయన శాస్త్రంలో, గురువారం సాహిత్యంలో నోబెల్ బహుమతి విజేతల పేర్లను ప్రకటిస్తారు. శుక్రవారం నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించనున్నారు. ఈ నెల 9న అర్థశాస్త్రంలో ఈ బహుమతి గ్రహీత పేరును వెల్లడిస్తారు. విజేతలకు డిసెంబర్ 10న నోబెల్ బహుమతులు ప్రదానం చేస్తారు. గత ఏడాది నోబెల్ గ్రహీతలకు 10 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లు అందజేశారు. ఈసారి 11 మిలియన్ల క్రోనర్లు ఇవ్వనున్నారు. నోబెల్ బహుమతి విజేతలు ఈ బహుమతితో పాటు అనేక ఇతర కానుకలు అందుకుంటారు. ఇక్కడ కీలక విషయం ఏమిటంటే ఈ బహుమతి కింద వారికి ఊహకందనంత నగదు లభిస్తుంది. దీనితో పాటు ప్రపంచ వ్యాప్తంగా వీరికి అత్యంత ఆదరణ లభిస్తుంది. నోబెల్ విజేతలకు డబ్బుతో పాటు బంగారు పతకాన్ని, సర్టిఫికెట్‌ను కూడా అందజేస్తారు. 2020 సంవత్సరంలో ఈ మొత్తం ఒక కోటి స్వీడిష్ క్రోనార్‌గా ఉంది. 2017వ సంవత్సరంలో ఇది 90 లక్షల స్వీడిష్ క్రోనార్‌గా ఉంది. 2012లో నోబెల్ విజేతలకు 80 లక్షల స్వీడిష్ క్రోనార్లను అందించారు. దీని ప్రకారం చూస్తే కాలక్రమేణా బహుమతిగా వచ్చే మొత్తం కూడా పెరుగుతూ వచ్చింది. 1901లో మొదటిసారి నోబెల్ బహుమతిని అందించినప్పుడు, ఒక్కో కేటగిరీ ప్రైజ్ మనీ 150,782 స్వీడిష్ క్రోనార్‌గా ఉండేది. అంటే ఆ మొత్తాన్ని ప్రస్తుత భారతీయ రూపాయల్లోకి మారిస్తే రూ.11 లక్షలకు పైగానే ఉంటుంది. అంటే తొలిసారి నోబెల్ బహుమతి మొత్తం రూ. 11 లక్షలు ఉండగా, అది ఇప్పుడు రూ. 8 కోట్లకు పెరిగింది.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**కరీమాబాద్,అక్టోబర్3(శ్రీచక్ర) :**

సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీ రామరక్ష అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మంగళవారం వరంగల్‌లోని 44వ డివిజన్‌లో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చెవ్వ శివరామకృష్ణతో పాటు దాదాపు 500మంది ఎమ్మెల్యే అరూరి రమేశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

**పెద్దకడబూరు, అక్టోబర్ 3 (శ్రీచక్ర) :**

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరం లాంటిదని వైసీపీ జిల్లా కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎంపీడీఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైసీపీ జిల్లా కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముత్తమ్మ, ఎంపీటీసీ బడెమ్మలు పర్యవేక్షించి వైద్యాధికారిణి శాంతిజ్యోతితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు, మద్య తరగతి కుటుంబాలకు వరం లాంటిదన్నారు. పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి వైద్యం అందాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్ వైజర్ వీరగోవిందమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ ను సందర్శించి, వివిధ రకాలైన వంటకాలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యల్లప్ప, వైసీపీ నాయకులు తెలుగు చిన్న వీరేష్, కడబూరి, యోహాను, లక్ష్మన్న, బొడ్డన్న, డీఎల్ డీఓ నాగేశ్వరరావు, తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఈఓఆర్డీ



జనార్ధన్, వైద్యాధికారి రవిచంద్ర, కంటి వైద్య నిపుణులు విజయ్ సందీప్, సీహెచ్ఓ కృష్ణ మోహన్, పంచాయతీ కార్యదర్శి అయ్యపురెడ్డి, వీఆర్వో కృష్ణమూర్తి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెదేపా శ్రేణులు డైవర్షన్ పాలిటిక్స్ ఉచ్చులో పడొద్దు

ఓట్లను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోండి

ప్రజల్లోకి వెళ్లి పార్టీ కార్యక్రమాలు కొనసాగించాలి

రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడిన టి.జి భరత్

**కర్నూలు, అక్టోబర్ 3(శ్రీచక్ర)**

రాష్ట్రంలో జరుగుతున్న డైవర్షన్ పాలిటిక్స్ ఉచ్చులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పడొద్దని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ జరుగుతున్నాయని చంద్రబాబు నాయుడు అరెస్టయినప్పటి నుండీ తాను చెబుతూనే ఉన్నానన్నారు. అందుకు నిదర్శనంగానే చాలా మంది ఓట్లు తొలగించబడ్డాయన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు, సమస్యలను పక్కదారి పట్టించేందుకే చంద్రబాబు అరెస్టు జరిగిందన్నారు. తమ వెరిఫికేషన్ లో తొలగించాయని తేలిన ఓట్లనన్నింటినీ మళ్లీ నమోదు చేయిస్తున్నట్లు తెలిపారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ముందుగా ఓట్లను చెక్ చేసుకోవాలని, తమకు చెందిన వారివి కూడా పరిశీలించాలని కోరారు. తమకున్న సమయంలోనే ఓట్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో దీక్షలు, నిరసనల వరకే పరిమితం అవ్వకుండా ప్రజల్లోకెళ్లి అరెస్టు గురించి వివరించడం, రాష్ట్రంలో ఉన్న సమస్యలను తెలపడం, తెదేపా మేనిఫెస్టో గురించి చెప్పి.. బాబు ష్యూరిటీ బాండ్ పేపర్లను అందజేయడం వంటి కార్యక్రమాలన్నీ రోజూ చేయాలని స్పష్టం చేశారు. లేదంటే ఈ డైవర్షన్ పాలిటిక్స్ ఉచ్చులో మనమంతా పడిపోయినట్లేనని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. చంద్రబాబు అరెస్టుతో



పెద్ద పెద్ద కంపెనీలు ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలంటే భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కార్పోరేటర్ పరమేష్, నేతలు నాగ వీరాంజనేయులు, ఊట్ల రమేష్, ఆనంద్ రాజు, ఇబ్రహీం, సత్రం రామక్రుష్ణుడు, చెన్న, పాల్ రాజ్, ప్రభాకర్, నగర మహిళా కమిటీ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా రక్తదానం చేసిన చల్లా మహేష్, పావని దంపతులు

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 3శ్రీచక్ర;**

ఎంతోమంది ప్రజలకు గతవారం రోజులుగా అన్నదానం నిర్వహిస్తూ ఆదర్శ ప్రాయుడైన సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ బాటలో ఆయన కొడుకు, కోడలు స్వచ్ఛందంగా ప్రాణదానం చేయాలనే ఉద్దేశ్యంతో రక్తదానం చేశారు. వివరాల్లోకెళితే... ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ లో డిఎస్పీగా ఎంపికైన బొంత పావని, చల్లా మహేష్ స్వచందంగా తలసమియ వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేశారు. ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ తరుపున వారికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపి సర్టిఫికేట్ అందజేశారు.



# వైసీపీలో ఒంటరైన రోజా...

**తిరుపతి, అక్టోబరు 3, శ్రీచక్ర;**

సీపీలో మంత్రి రోజా ఒంటరి అయ్యారన్న టాక్ వినిపిస్తోంది. ఆమెపై టిడిపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా.. వైసీపీ నేతలు ఎవరూ కౌంటర్ అటాక్ ఇవ్వడం లేదు. అయితే ఈ విషయంలో ఆమెది స్వయంకృతాపమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. సినీ రంగం నుంచి ఆమె రాజకీయాల వైపు అడుగులు వేశారు. తెలుగుదేశం పార్టీలోకి ఎంట్రీ ఇచ్చారు. పార్టీ పరంగా కీలక పదవులు చేపట్టిన ఆమె.. ఎమ్మెల్యేగా రెండుసార్లు పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఆది నుంచి ఫైర్ బ్రాండ్ గా పేరు తెచ్చుకున్నారు. వైసీపీలో చేరి ఎమ్మెల్యేగా, ఆపై మంత్రిగా అనుకున్నది సాధించగలిగారు. కానీ ఈ క్రమంలో ఎక్కువమందితో శత్రుత్వాన్ని పెంచుకున్నారు. ప్రత్యర్థులకు టార్గెట్ గా మారారు.రాజకీయాల్లో దూకుడు కలిసి వస్తుంది. ఈ విషయంలో రోజా సక్సెస్ అయ్యారు. తన దూకుడు స్వభావంతోనే రాజకీయాల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఈ క్రమంలో ఆమె వివాదాస్పద ముద్రను తెచ్చుకున్నారు. చాలా సందర్భాల్లో చులకనగా మారిపోతున్నారు. ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు సంధించడంలో గాడి తప్పుతున్నారు. దానికి ఆమె మూల్యం చెల్లించుకుంటున్నారు. తాజాగా టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆమె గత జీవితం ఇది అంటూ వ్యక్తిగత హననానికి పాల్పడ్డారు. అయితే దీనిని తిప్పి కొట్టడంలో మాత్రం వైసీపీ ఘోరంగా వైఫల్యం చెందింది. తోటి మంత్రులు, వైసీపీ సీనియర్లు కనీసం పట్టించుకోలేదు. ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ గా మారింది. గతంలో తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం ఉన్నా.. ఒంటరిని చేశారన్న ఒకే ఒక్క కారణంతో ఆ పార్టీకి దూరమయ్యారు. ఇప్పుడు కూడా వైసీపీలో అదే పరిస్థితి ఆమెకు ఎదురవుతోంది.వాస్తవానికి ఆమెకు వచ్చే ఎన్నికల్లో ప్రచారం జరుగుతోంది. మంత్రి పదవి ఇచ్చినంత సులువుగా టికెట్ కేటాయించే అవకాశాలు లేవని వైసిపి వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆమెకు సొంత నియోజకవర్గంలోనే సొంత పార్టీ శ్రేణుల నుంచి వ్యతిరేకత ఉంది. ఇటీవల సీఎం జగన్ సైతం నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులతో ఉన్న విభేదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇది రోజా లాంటి నేతలకు వర్తిస్తుందని సంకేతాలు ఇచ్చారు. మరోవైపు రోజా ప్రత్యర్థులకు పార్టీ హై కమాండ్ అగ్రతాంబూలం ఇస్తోంది. వారికి ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చేయూతనిస్తోంది. సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓ బీసీ నేతను అభ్యర్థిగా ఖరారు చేశారని ప్రచారం జరుగుతోంది. ఇటువంటి తరుణంలోనే తాను ఒంటరిగా మారానని రోజా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యర్థులపై రాజకీయ విమర్శలు చేయడానికి ముఖ్య కారణం సీఎం జగన్ సంతృప్తి పెట్టడానికేనని టాక్ నడుస్తోంది. ఈ క్రమంలో ఆమె స్థాయికి మించి విమర్శలు చేస్తున్నారు. ప్రత్యర్థులపై వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారు. ఇప్పుడు ఆమెకు అవే ప్రతిబంధకంగా మారాయి. అటు సొంత పార్టీ నేతలు సైతం ఆమెను లైట్ తీసుకుంటున్నారు. అందుకే తాజాగా బండారు సత్యనారాయణ వ్యాఖ్యలను ఒక్క మంత్రి కూడా తప్పు పట్టలేదు. సీనియర్లు ఎవరూ ఖండించలేదు. అసలు మంత్రి రోజా తమ పార్టీయే కాదన్నట్టు వారి వ్యవహార శైలి ఉంది. చివరికి వైసీపీ విషయాల్లో వకాల్తా పుచ్చుకునే దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించాల్సి వచ్చింది. అయితే ఆయన వ్యవహార శైలి అందరికీ తెలిసిందే. రోజా విషయంలో ఆయన మద్దతు తెలపడం ప్లస్ కంటే మైనస్ అధికం. మహిళల విషయంలో ఆయన ప్రవర్తన చూసినవారు.. సరిపోయారు అంటూ వ్యాఖ్యానిస్తున్నారే కానీ.. ఓ మహిళా మంత్రి విషయంలో బాధ్యతగా వ్యవహరించారని ఎవరు అనుకోవడం లేదు. మొత్తానికైతే తాజా పరిస్థితులు చూస్తుంటే మంత్రి రోజా వైసీపీలో ఒంటరైన పరిస్థితి కనిపిస్తోంది.

# రామచంద్రాపురంలో ఇంటర్నల్ ఫైట్

**కాకినాడ, అక్టోబరు 3,శీచక్ర;**

రామచంద్రపురం టీడీపీకి కంచుకోట. గత ఎన్నికల్లో వైసీపీ గెలుపొందినా, తెలుగు తమ్ముళ్లు మాత్రం పార్టీని అంటిపెట్టుకునే ఉన్నారు. అయితే, సరైన నాయకత్వం లేక టీడీపీ పరిస్థితి దిగాలుగా తయారైంది. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో రాష్ట్రమంతా పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నా, ఇక్కడ మాత్రం అనుకున్నంత స్థాయిలో ఉపయోగించుకోలేకపోవడం పెద్ద మైనస్‌గా మారింది. 1994 ఎన్నికల్లో తోట త్రిమూర్తులు స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన అనంతరం తెలుగు దేశం పార్టీలో చేరారు. అప్పటినుంచి ఆయన పార్టీని అంటిపెట్టుకొని ఉంటూ, పలుమార్లు ఈ పార్టీ తరుపున గెలుపొందారు. ప్రజా రాజ్యం స్థాపించిన తరువాత ఆ పార్టీలో చేరారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేశారు. మరలా, 2019 ఎన్నికల్లో త్రిమూర్తులు టీడీపీ సింబల్ మీద పోటీ చేసి ఓడిపోయారు. అయితే, వైసీపీ అభ్యర్థి ప్రస్తుత మంత్రి వేణు గోపాల కృష్ణకు బలంగా పోటీ ఇచ్చారు. కేవలం 5 వేల ఓట్ల తేడాతోనే ఓటమి పాలయ్యారు. తదనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. దాంతో ఇక్కడి టీడీపీ కేడర్ డీలా పడిపోయింది.సుదీర్ఘ కాలం తరువాత రెడ్డి సుబ్రహ్మణ్యాన్ని ఇన్‌చార్జిగా టీడీపీ అధిష్టానం నియమించింది. కానీ ఈయన పార్టీ పటిష్టతకు చేసిన ప్రయత్నాలు పెద్దగా ఏమీ లేవనే విమర్శలు ఉన్నాయి.

# కర్నాటక మద్యం స్వాధీనం - ఒకరు అరెస్టు

**పెద్దకడబూరు, అక్టోబర్ 3 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండల పరిధిలోని రంగాపురం గ్రామ శివారులో ఈడిగ హరిచంద్ర గిలకసూగూరు నుండి కర్ణాటక మద్యంను అక్రమంగా రవాణా చేస్తుండగా మంగళవారం ఎస్ఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. అతని వద్దనుండి 96 కర్ణాటక టెట్రా ప్యాకెట్స్ మరియు మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి కోర్టుకి పంపినట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమంగా మద్యాన్ని అమ్మితో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో 19వ రోజు రిలే నిరాహార దీక్షలు



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 3 శ్రీచక్ర;**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా టిడిపి రాష్ట్ర నాయకులు సి.యం. సురేష్ నాయుడు నేతృత్వంలో స్థానిక కొర్రపాడు రోడ్డు లోని అన్నా క్యాంటీన్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం 19వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలలో టీడీపీ రాష్ట్ర నాయకులు సి.యం.సురేష్ నాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్, రాష్ట్ర తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజ, టౌన్ బ్యాంక్ ప్రెసిడెంట్ కె ఖలీల్ బాషా, జిల్లా రైతు పార్లమెంట్ కార్యదర్శి వెలవల్లి పద్మనాంబ రెడ్డి, యువ నాయకుడు నవీన్ రెడ్డి, పి.చైతన్య, టి.సురేష్, బి.కార్తీక్, పి.అరుణ్ కుమార్, చిన్న పుల్లయ్య, కృష్ణ, పకిరా, విశ్వనాథ్, రంగ, ఓబులేసు, నాగరాజు, వంశి, రామకృష్ణ, రాజశేఖర్, ఎల్లయ్య, చంద్ర, కె.సంజీవ్ రాయుడు మరియు పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ను పక్కన పెట్టేశారా

**విశాఖపట్టణం, అక్టోబరు 3, శ్రీచక్ర;**

ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీగా బీజేపీ ముద్ర వేసుకుంది. విభజన హామీలు నెరవేర్చలేదని ప్రజలు కమలనాథులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెనుకబడిన జిల్లాలకు బుందేల్? ఖండ్? తరహా ప్యాకేజీ ఇవ్వలేదు. విశాఖ? కాకినాడ పెట్రో కారిడార్? ఆచూకీ లేదు. విజయవాడ మెట్రో గురించి అసలు పట్టించుకోవడం లేదు. రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వడం లేదు. విశాఖ రైల్వే జోన్? ప్రకటనలకే పరిమితమైంది. కడప ఉక్కు గిట్టుబాటు కాదని చెప్పేసింది. రామాయపట్నం మేజర్? పోర్టు నిర్మాణానికి బదులు రాష్ట్ర సర్కారుతో మినీ పోర్టుగా మార్చేసిందివిభజన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయకున్నా పెట్రోలు, డీజిల్? ధరలు పెంచేసి ప్రజలు జేబులు కొడుతోంది. వంట గ్యాస్? ధరను ఒకటిన్నర రెట్లు పెంచేసింది. నిత్యావసరాలపై జీఎస్టీ పన్నులు బాదేస్తూ సగటు ప్రజల మూలిగలు పీల్చేస్తోంది. ఇవి చాలక విద్యుత్? సంస్కరణలతో జనాన్ని నిలువు దోపిడీ చేయడానికి కంకణం కట్టుకుంది. అర్బన్? సంస్కరణల పేరుతో ఆస్తి, ఇంటి పన్నులను పెంచేసింది. రాష్ట్ర సర్కారుతోపాటు అధికార ప్రతిపక్షాలను గుప్పెట పట్టి నోరెత్తకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని రాజకీయ విశ్లేషకులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మూడేళ్ల నుంచి విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం కార్మికులతో పాటు ప్రజా సంఘాలు ఆందోళనలు కొనసాగిస్తున్నాయి. కేంద్ర సర్కారు మాత్రం అమ్మకం నుంచి వెనక్కి తగ్గేది లేదని తెగేసి చెబుతోంది. ఆత్మ బలిదానాలతో సాధించుకున్న ఉక్కు జోలికొస్తే ఖబడ్దార్? అంటూ కార్మికులు కన్నెర్రజేస్తున్నారు. ఉత్తరాంధ్రకు తలమానికంగా ఉన్న స్టీల్? ప్లాంటును అదానీ పోర్టు నానా ఇబ్బందులకు గురిచేస్తోంది. గంగవరం పోర్టుగా ప్రభుత్వం నిర్మాణం చేపట్టినప్పుడు స్టీల్? ప్లాంటు భూములు ఇచ్చారు. ఆ విశ్వాసం కూడా లేదు. విదేశాల నుంచి స్టీల్? ప్లాంటు కోకింగ్? కోల్? దిగుమతి చేసుకుంటుంది. ముడిసరుకుతో వచ్చిన షిప్పులకు బెర్త్?లు కేటాయించకుండా వేధిస్తోంది. పెంచిన ధరల ప్రకారం చెల్లిస్తేనే సరకు విడుదల చేస్తామని మొండికేస్తోంది.పీకల్లోతు కష్టాల్లో ఉన్న స్టీల్? ప్లాంటు మూడో బ్లాస్ట్? ఫర్నేస్?లో ఉత్పత్తి నిలిచిపోయి ఏడాది కావొస్తోంది. వర్కింగ్? క్యాపిటల్? లేక నానా అవస్థలు పడుతోంది. ఇలాంటి సమయంలో కేంద్రంలోని బీజేపీ సర్కారు ప్లాంటు విక్రయం నుంచి వెనక్కిపోతే వెంటనే సొంత ఐరన్? ఓర్? గనులు కేటాయించాలి. వర్కింగ్? క్యాపిటల్? సమకూర్చి ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సన్నిహితుడైన గౌతమ్? అదానీకి చెప్పి స్టీల్? ప్లాంటును ఇబ్బందులు పెట్టొద్దని కట్టడి చేయాలి. ఇవేం చేయకుండా జీవీఎల్? మాటలు ఎలా నమ్మాలి ? పంజాబ్? రైతుల వీరోచిత పోరాటంతో వినాశకర వ్యవసాయ బిల్లులను వెనక్కి తీసుకున్న కేంద్రం దొడ్డి దోవన అమలు చేస్తోంది. పంజాబ్?లో అదానీ భారీ గోదాముల నిర్మాణానికి అనుమతినిచ్చింది. విశాఖ స్టీల్?పై పోరాడుతున్న శక్తుల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికేనన్నట్లు జీవీఎల్? వ్యాఖ్యలు ఉన్నాయని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
ప్రకాశం/నెల్లూరు

# మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు

**శ్రీచక్ర, మార్కాపురం**

మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధ్యక్షతన రిలే నిరాహార దీక్షలు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ తో వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు కసితో రగిలిపోతున్నారు - మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. నేను సైతం బాబు కోసం అంటూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఈరోజు తర్లపాడు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఒకరోజు రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత 21 రోజులుగా పట్టు వదలని విక్రమార్కుల్లాగా మన నియోజకవర్గంలో మరియు రాష్ట్రమంతట తెలుగుదేశం కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు చేయడం అభినందనీయమని, మార్కాపురం పట్టణంలో ఈనెల నాలుగో తేదీన యాదవ సోదరులు, ఐదవ తేదీన బ్రాహ్మణ సోదరులు, ఆరవ తేదీన రజక, గౌడ సోదరులు, ఏడవ తేదీన న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలో పాల్గొంటారని తెలియజేశారు.రేపటినుండి గ్రామాల్లో వార్డుల్లో కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి పాంప్లెట్లుపంచుతూ ప్రతి ఒక్కరికి తెలియజేయాలని తద్వారా వైసిపి ఆగడాలను ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ రిలే నిరాహార దీక్ష శిబిరంలో తార్లపాడు మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.




# మానవ మహోపకారి ముహమ్మద్ ప్రవక్తజన్మదినమాసంపురస్కరించుకుని

**శ్రీచక్ర మార్కాపురం**

మార్కాపురం జమాతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ముహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పై హైస్కూల్ మరియు ఇంటర్ స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందిలి. ఈ వ్యాసరచన పోటీల్లో హైస్కూల్ స్థాయిలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు మొదటి బహుమతి రుక్సానా,ద్వితీయ బహుమతి సుమయ్య ,ఇంటర్ స్థాయిలో మొదటి బహుమతి ఆసియా సాధన జూనియర్ కాలేజి,ద్వితీయ బహుమతి అఫీఫ సాధన జూనియర్ కాలేజి విద్యార్థినులకు స్థానిక మున్సిపల్ స్కూల్ నందు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జమాఅతె ఇస్లామి హింద్ జిల్లా ఉపాధ్యక్షురాలు తబస్సుమ్ మాట్లాడుతూ మహిళను సమాజం నేటికీ రెండో తరగతి పౌరురాలిగా భావించడం వలన సమాజం లో మహిళ స్థాయి నానాటికీ దిగజారి పోవడం శోచనీయమని, ప్రజల దృష్టిలో మహిళ కూడా మనిషే, ఆమెకు హక్కులు ఉన్నాయన్న దృక్పథం వచ్చినప్పుడు మాత్రమే ఆమెపట్ల గౌరవ భావం వస్తుందని అప్పుడే ఆమె పై జరిగే అత్యాచారాలు ఆగుతాయని,మద్యం, వరకట్నం నిషేధించడం లాంటి చర్యలు చేపట్టి ప్రభుత్వాలు మహిళల ఔన్నత్యాన్ని పెంచే ప్రయత్నం చేయాలని మహిళలు కూడా సమాజ నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషిస్తారని తల్లిగా, చెల్లిగా,కుమార్తె గా భార్యగా ఆమె స్థానం సాటిలేనిదని అలాంటి మహిళను కాపాడుకోలేకపోవడం మనదేశ దౌర్భాగ్యం అని,అత్యాచారాల్లో మనదేశం ప్రపంచం లోనే మొదటి స్థానంలో ఉండడం శోచనీయం అని అన్నారు.పద్నాలుగు వందల సంవత్సరాల క్రితమే తల్లి పాదాల కింద స్వర్గం ఉందని,కుమార్తెకు తండ్రి ఆస్తిలో హక్కు కలిగి ఉందని, స్త్రీలను సంరక్షించడం, వారికి చదువు చెప్పించడం, వారికి పెళ్లి చేయడం,రేపటి మెరుగైన జీవితం కోసం శిక్షణ ఇవ్వడం వంటి మహిళలను గౌరవించమన్న ముహమ్మద్ ప్రవక్త సూక్తులు నేటి ఆధునిక కాలానికి ఎంతో ఆదర్శమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెఐహెచ్ పట్టణ మహిళా అధ్యక్షురాలు షాహెదా, మహిళా కార్యకర్తలు ఆసిఫా,ఆసియా,ఆయిషా,సర్తాజ్ ,విద్యార్థినులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తాసిల్దార్

తాసిల్దార్ నేలపాటి మల్లికార్జున్

**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలో పలు గ్రామ పంచాయతీలో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తూర్పు రొంపి దొడ్ల గ్రామ రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ నేలపాటి మల్లికార్జున్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ హరి నారాయణ ఆదేశాల మేరకు కందుకూరు సబ్ కలెక్టర్ సూచనల మేరకు గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడానికి ప్రధాన ఉద్దేశం గ్రామంలోని భూమిలేని నిరుపేదలకు భూపట్టాలు మంజూరు చేయాలని ఉద్దేశంతో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక గ్రామ సచివాలయంలో అన్ని వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి ప్రజలు ప్రభుత్వం అర్హత కలిగిన లబ్ధిదారులకు భూపట్టాలు మంజూరు చేపడుతున్న క్రమంలో గ్రామ రెవెన్యూ సదస్సులో ప్రజలు పాల్గొని స్థానిక తాసిల్దార్ కు మరియు పలు గ్రామాల్లో స్థానిక వీఆర్వోకు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమం లో వీఆర్వో నరసింహం వీఆర్ఏ తదితరులు ఉన్నారు.



# నారా హమారా అంటున్న ముస్లిం సోదరులు

**శ్రీ చక్ర ఉదయగిరి కలిగిరి**

ఉదయగిరి నియోజకవర్గం లోని కలిగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర ఆధ్వర్యంలో బాబు తో నేను కరపత్రాలను చంద్రబాబు నాయుడు ను అక్రమ అరెస్ట్ ను ప్రజలకు వివరిస్తూ మండలంలోని క్రాకుటూరు గ్రామ పంచాయతీ లో ముస్లిం కాలనీ లో కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ప్రజల్లో అనూహ్య స్పందన వస్తుందని అన్నారు. పంచాయతీలోని ఏ ఇంటికి వెళ్లిన చంద్రబాబును అరెస్ట్ చేయడం ఎంతో దురదృష్టకరమని చాలా బాధాకరమని స్థానిక ప్రజలు అంటున్నారని తెలిపారు. ఆయనకు ప్రజలందరూ సంఘీభావం తెలుపుతున్నారని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావును అఖండ మెజారిటీతో గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ లు నాయబ్, రాజ , మధన్ , టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాబుతో నేను ఇంటింటా ప్రచారం.. కరపత్రాలు పంపిణీ

ప్రచారంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నేతలు

**శ్రీ చక్ర ఉదయగిరి సీతారాంపురం వరికుంటపాడు**

ఉదయగిరి నియోజకవర్గం లోని సీతారాంపురం మండలంలో బాబుతో నేను ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాబు తో నేను ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ని వివరిస్తూ బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వెంగల్ శెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలం లోని బేసినేనిపల్లె పంచాయతీ యూనిట్ ఇంచార్జ్ తురకా వెంకటేశ్వర్లు పరిది లోని 19,20,21,22,23,24,25 బూత్ లలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజలు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ తమకు సంఘీభావం తెలుపుతూ బాబు తోనే నేను ఇంటింటా ప్రచారంలో పాల్గొంటూ కరపత్రాలను అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు వెంకటేశ్వర్లు రెడ్డి, బూత్ ఇంచార్జ్ లు విజయ్, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, శ్రీను,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మండలంలోని నల్లి రామయ్య యూనిట్ పరిధిలోని పోలింగ్ బూత్ పరిధిలో బాబుతో నేను ఇంటింటా ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే వరికుంటపాడు మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో నాదెళ్ల రాజా ఆధ్వర్యంలో స్థానిక పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటా ప్రచారం నిర్వహించి బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేశారు.



# ట్రైనింగ్ పూర్తి చేసుకొని వచ్చిన గ్రూప్ వన్ అధికారి తోట చందన (ఎం పీ డీ వో)



**శ్రీచక్ర మార్కాపురం**

పట్టణంలోని గ్రూప్ వన్ అధికారులై నియామకమైన మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కుమారి తోట చందన ఆరుమాసములు ప్రభుత్వం నిర్దేశించిన ట్రైనింగ్ ప్రోగ్రాములో హాజరై ఆరు నెలల శిక్షణ అనంతరము తిరిగి మార్కాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులలో ఒకటవ తేదీ చేరి ఉన్నారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా గౌరవ మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కుందూరు నాగార్జున రెడ్డి ని నివాసంలో కలసినారు. వారితో పాటుగా గౌరవ జడ్పిటిసి సభ్యులు నారు బాపన రెడ్డి నీ కూడా కలసి ఉన్నారు. వారితో పాటుగా మండల పరిషత్ నూతన పరిపాలన అధికారి (సూపరిండెంట్) డి. ఖాదర్ మస్తాన్ సీనియర్ అసిస్టెంట్, టైపిస్టు కలిసిన వారిలో ఉన్నారు .

# నూతన జగనన్న కాలనీలు పరిశీలన




హౌసింగ్ డిఇ పి. రామకృష్ణారావు

**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలోని నల్లబోతుల కాలనీ లో నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీలు హౌసింగ్ డిఇ పరిశీలించారు. మండలంలోని జగనన్న కాలనీలు హౌసింగ్ ఏఈ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇళ్లను హౌసింగ్ డిఇ పి రామకృష్ణ రావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీ ఇళ్లను పరిశీలించి త్వరగా లబ్ధిదారులకు బిల్లులు నమోదు చేసి వారికి వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, స్థానిక సర్పంచ్ తనయుడు బండారు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలన




**శ్రీ చక్ర మర్రిపాడు**

మర్రిపాడు మండలంలోని నందవరం గ్రామంలో ఎం, ఐ, ట్యాంక్ (చెరువు కట్ట) వద్ద జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు మంగళవారం నాడు ,పి.డి డ్వామా డి, వెంకట రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు సరిపడా వేతనం 272 రూపాయలు వర్తిస్తుందని కనుక ప్రతి ఒక్కరూ కొలతల ప్రకారం పనిచేయాలని, అదేవిధంగా 100 రోజుల పనికి గాను 27,200/- వేతనం పొందుతారని, తక్కవ కొలతలతో పని చేస్తే కూలీ రూపం లో నష్టం పోతారని ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 6 నుంచి 11 లోపు పనులను పూర్తిచేసుకోవాలని ఆయన కూలీలకు సూచించారు. ఆయన వెంట ఈ,సీ, మల్లికార్జున్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ డి,రవీంద్ర నందవరం ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ బాషా, స్థానిక పెద్దలు గాలిబోయిన రామ్మోహన్,ఉపాధి కూలీలు పోలుగున్నారు.

# ప్రజలకు వైద్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

పాల్గొన్న మండల ఎంపీపీ జయంత్ రెడ్డి, ఎన్ డి సి సి డైరెక్టర్ చలమారెడ్డి, మండల కన్వీనర్ దొంతి రెడ్డి వాసిరెడ్డి పాల్గొన్నారు

**శ్రీ చక్ర ఉదయగిరి దుత్తలూరు**

దుత్తలూరు మండలం లోని ఏరుకొల్లు గ్రామ సచివాలయ పరిధిలో మండల ఎంపీపీ చేజర్ల జయంత్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్థానిక ఎంపీడీవో ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎన్ డి సి సి డైరెక్టర్ చలమారెడ్డి మండల కన్వీనర్ దొంతి రెడ్డి వాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ జయంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజులపాటు నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను 29 సెప్టెంబర్, 2023న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, తాడేపల్లి నుండి లాంఛనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు మండలంలోని ఏరుకొల్లు గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సచివాలయంలోని ప్రతి కుటుంబానికి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ఇటువంటి బహుత్రా కార్యక్రమం గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని అలాంటిది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేరుగా గ్రామానికి వైద్య నిపుణులు పంపించి వైద్య పరీక్షలు చేయించి వారి సూచనల మేరకు అవసరమైన మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. అందువలన ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆరోగ్యాలను సురక్షితంగా కాపాడుకోవాలని కోరారు. అనంతరం జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చేజర్ల చలమారెడ్డి రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటికి వెళ్లి మరీ ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం ఉచితంగా వైద్య పరీక్షలు – హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు – మందులు – ఉచితంగా కళ్లద్దాలు, హెల్త్ ప్రొఫైల్ మ్యాపింగ్ తో పాటు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ , ఆరోగ్య ఆసరా పై అవగాహన, అవసరమైతే ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులకు పంపడం లాంటి జాగ్రత్తలతో పాటు వారు పూర్తి ఆరోగ్యవంతులయ్యేంతవరకు వారిని చేయి పట్టుకుని నడిపించే వినూత్న కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని అన్నారు. అనంతరం మండల కన్వీనర్ దొంతి రెడ్డి. వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో రాష్ట్రంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మండలంలో స్థానిక సచివాలయ పరిధిలో వైద్య నిపుణులు చేత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ క్యాంపులో జనరల్ వైద్య నిపుణులు, కీళ్లు,ఎముకల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, గైకాలజిస్ట్ నిపుణులు తదితరులు పాల్గొంటారని అన్నారు. అందువలన సచివాలయ పరిధిలోని ప్రతి కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందిస్తున్నటువంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు నేరుగా ప్రజలకు అందించే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని అందుకు అనుగుణంగా సచివాలయ వ్యవస్థను రూపొందించి ప్రభుత్వ సేవలు నేరుగా సచివాలయం ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు తదితర అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే వైయస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రాథమిక చికిత్స కు సంబంధించిన సౌకర్యాలు అందించడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా నవరత్నాల ద్వారా ప్రజలకు నేరుగా సంక్షేమ కార్యక్రమాలు నిధులు లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందాలంటే స్థానిక నాయకులు చేత ఆమోదం పొందడం, లేక జన్మభూమి కమిటీ సభ్యులు చేత ఆమోదం పొందటం తదితర వ్యవహారాలు ఉండేయని కానీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేరుగా సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలే అకౌంట్లోకి జమ చేయడం జరుగుతుందని అన్నారు. అందువలన మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరు భవిష్యత్తులో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ తిరిగి వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని అలాగే ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించుకోవాలని అన్నారు.అలాగే బ్రహ్మేశ్వరం గ్రామ సర్పంచ్ మీసాల సుబ్బరాయుడు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల అన్ని రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించి తగు వైద్యం అందించడం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అందుకు సచివాలయ పరిధిలోని ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఏరు కొల్లు గ్రామ సర్పంచ్ శ్రీమతి షేక్ మస్తాన్ బి – మీరావలి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, రక్తహీనత బాధితులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ మందులు, ఫుడ్ సప్లిమెంట్స్ కూడా ఉచితంగా జగనన్న ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అనంతరం మండల ఎంపీడీవో ఎం సాయి ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 15న ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా మండలంలోని ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబాలని అనారోగ్య బాధితులను గుర్తించి వారికి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య నిపుణులు చేత పరీక్షించి వారి సూచనల మేరకు ప్రభుత్వం ఉచితంగా మందులు కూడా అందించడం జరుగుతుంది. అలాగే దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నిరంతరం వారిని సమీక్షించి ఎప్పటికప్పుడు డాక్టర్లు సూచనల మేరకు అవసరమైన మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఐదు దశల్లో వివిధ రూపాలలో ప్రజలకు అవగాహన కల్పించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

5 దశల్లో జగనన్న సురక్ష

1. మొదటి దశ

–గృహ సందర్శన

సెప్టెంబర్ 15 నుంచి షెడ్యూల్ ప్రకారం మీ సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంప్ ప్రారంభానికి 15 రోజుల ముందే

సెప్టెంబర్ 15 నుండి షెడ్యూల్ ప్రకారం ఇంటింటికీ వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఔత్సాహికులతో కూడిన టీమ్ తెలియజేస్తారు.

2. రెండవ దశ

–ఉచిత వైద్య పరీక్షలు, టోకెన్ల జారీ

షెడ్యూల్ ప్రకారం మీ సచివాలయ పరిధిలో హెల్త్ 14 రోజుల ముందు నుండి ఏఎన్ఎం, సీహెచ్ వో, ఆశా వర్కర్ల ద్వారా వాలంటీర్ల సహకారంతో ప్రజలకు ఇంటివద్దే బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, యూరిన్, స్పూటమ్ (కళ్లె) పరీక్షలతో పాటు జ్వరంతో బాధపడుతున్న వారికి మలేరియా, డెంగీ లాంటి మొత్తం 7 రకాల పరీక్షలు నిర్వహించి.. ఫలితాలు ఆరోగ్య సురక్ష యాప్ లో నమోదు తర్వాత ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా ఎలా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పిస్తారు.. హెల్త్ క్యాంపు తేదీ, స్థలం వంటి వివరాలతో కూడిన టోకెన్ల జారీ చేయడం జరుగుతుంది



అని అన్నారు.

3. మూడవ దశ

షెడ్యూల్ ప్రకారం హెల్త్ క్యాంపునకు 3 రోజుల ముందుగా

ఆరోగ్య సమస్యలున్నవారు వైద్య శిబిరాలకు హాజరయ్యేందుకు వీలుగా వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఔత్సాహికులతో కూడిన టీమ్ మీ సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంప్ నిర్వహించే 3 రోజుల ముందు సదరు గృహాలను మరోసారి సందర్శించి హెల్త్ క్యాంపు పై అవగాహన కల్పించి తేదీ, స్థల వివరాలు గుర్తు చేయడం జరుగుతుంది అని తెలిపారు.

4. నాల్గవ దశ

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం.. (హెల్త్ క్యాంప్)

నలుగురు సీనియర్ డాక్టర్లచే ఉచిత వైద్య పరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ... అవసరమైన వారికి ఉచితంగా కంటి పరీక్షలు, కళ్లద్దాలు, ఈసీజీ మరియు రక్త పరీక్షలు, అవసరమైన వారికి ఫుడ్ సప్లిమెంట్స్ మ్యాపింగ్ తో పాటు డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా పై అవగాహన.. టోకెన్లు లేనివారు కూడా నేరుగా క్యాంపు వద్దకు వచ్చి ఉచిత వైద్యసేవలు అందించడం జరుగుతుంది అని అన్నారు.

5. ఐదవ దశ

నిరంతర పర్యవేక్షణ

నిరంతరం మీ చేయి పట్టుకుని తోడుగా ఉంటూ మెరుగైన వైద్యం కోసం హెల్త్ క్యాంపులలో డాక్టర్లు సిఫారసు చేసిన రోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రుల్లో చేర్చి అవసరమైన వైద్యం అందేలా చేస్తూ ఇప్పటికే ఆరోగ్యశ్రీ సేవలు అందుకున్న వారికి ఫాలోఅప్ సేవలు, ఉచితంగా మందులు అందించేందుకు వీలుగా గ్రామానికి చెందిన ఫ్యామిలీ డాక్టర్, వాలంటీర్లు, సీహెచ్ఓ, ఏఎన్ఎంలు వారికి తోడుగా నిలిచి చేయి పట్టుకుని నడిపిస్తారు.ఈ కార్యక్రమంలో నందిపాడు సొసైటీ చైర్మన్ మండల. శివ ,మండల జేఏసీ కన్వీనర్ అన్నపురెడ్డి వెంగల్ రెడ్డి, ఎంపీడీవో ఎం.సాయి ప్రసాద్ గారు, మండల డాక్టర్లు, తాసిల్దార్ చొప్ప .రవీంద్ర బాబు గారు, డిప్యూటీ తాసిల్దార్ నరేష్ గారు, సీనియర్ అసిస్టెంట్ వి.వి రామ్మోహన్ గారు, సోషల్ మీడియా కన్వీనర్ చుండి.చైతన్య కుమార్ రెడ్డి, షేక్ ఖాదర్ భాష,, పంచాయతీ కార్యదర్శులు డిడిఓ ఎం. నాగరాజు, హరికృష్ణ, మండల కార్యదర్శులు, సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగవరపు. వెంకటేశ్వర్లు రెడ్డి,మాజీ సర్పంచ్ సూర్ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,కరాది వెంకటేశ్వర్లురెడ్డి ,సూర్ కొండారెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్లు చేజర్ల. బ్రహ్మారెడ్డి నాగాచంద్రారెడ్డి, మట్ల మమత,ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, సచివాలయ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆహారం పంపిణీ

**ప్రత్తిపాడు: అక్టోబర్ 3 ( శ్రీ చక్ర)**

ప్రత్తిపాడు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో స్కానింగ్ కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆహార పంపిణీ ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ మారిశెట్టి సూర్య ప్రకాష్ ( చిన్న బాబు) కుమారుడు మారిశెట్టి సూర్యప్రభాస్ జన్మదినం(అక్టోబర్ ,1) పురస్కరించుకొని, మంగళవారం వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో సుమారు 62 మంది గర్భిణీ స్త్రీలకు ఒక్క రోజు పౌష్టికాహారం అందజేయబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ కన్యాకుమారి మాట్లాడుతూ ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు చేస్తున లయన్స్ క్లబ్ వారిని ,దాతల ను అభినందించారు.క్లబ్ ప్రెసిడెంట్ ఇంజనీర్ మోహన్ చేతుల మీదుగా ఈ సంవత్సరపు లైన్నిక్ ఇయర్ డైరీలు సభ్యులు అందరికి అందజేయబడినది. ఈ సేవా కార్యక్రమం లో అధ్యక్షులు లయన్ ఇంజనీర్ మోహన్ , సెక్రటరీ రెడ్డి నాయుడు, లయన్ ట్రెజరర్ ఫకీర్ రాజు, లయన్ డివిఎస్ రాజు ( రమేష్),లయన్ ఇంధన ఏసుబాబు, లయన్ సాంబశివరావు, లయన్ పిల్లా పద్మరాజు,లయన్ సంజీవరావు, లయన్ డేవిడ్ రాజ్, లయన్ సాకేత్ వర్మ, లయన్ మారిశెట్టి సూర్యప్రకాష్ (చిన్నబాబు),లయన్ స్టాన్లి, మరియు సహచర డాక్టర్ శ్వేత, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొనారు.




# పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే జగనన్న లక్ష్యం

మండల అధ్యక్షులు గవదగట్ల వెంకట లక్ష్మమ్మ...









**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలోని వేంపాడు గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం నాడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచ్ మరియు మండల ఎంపీపీ వెంకట లక్ష్మమ్మ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి చేవూరి శ్రీదేవి నేతృత్వంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీపీ వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై. యస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం ద్వారా ప్రజలందరూ అవసరమైన వైద్య సేవలను ఉచితంగా నేరుగా ప్రజలకు అందించాలని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఏం ముఖ్యమంత్రి చేయనటువంటి బహుత్రా కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని అన్నారు. ప్రజల వద్దకే పరిపాలన భాగంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు నేరుగా ప్రభుత్వ సేవలు సచివాలయం ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు విత్తనాలు తదితర అవసరమైనటువంటి అన్ని రకాలు నేరుగా ప్రజలకే అందిస్తుందని అన్నారు. అంతేకాకుండా వైయస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ ఒక్క కార్యక్రమం ద్వారా ప్రముఖ వైద్య నిపుణుల ద్వారా వైద్య పరీక్షలు తో పాటు అవసరమైనటువంటి మందులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ప్రజలం దరూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు నవరత్నాలు, జగనన్న తోడు, జగనన్న చేయూత, తదితర సంక్షేమ కార్యక్రమాలు స్థానిక వాలంటీర్ ఆధ్వర్యంలో నేరుగా ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. అందువలన ప్రజలందరూ భవిష్యత్తులో మళ్లీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరో సారీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఎంపీడీవో చేవూరి శ్రీదేవి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రభుత్వం వైద్య సేవలు నేరుగా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి మండల వైద్యాధికారి ఆయేషా పర్యవేక్షణలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు కోటేశ్వరరావు, జనరల్ వైద్య నిపుణులు భారతి, ఊపిరితిత్తుల్లో నిపుణులు దిలీప్, కీళ్లు ఎముకలు వైద్య నిపుణులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అందువలన సచివాలయ పరిధిలోని ప్రజలందరూ తమ ఆరోగ్య సమస్యలను వైద్య నిపుణులు చేత పరీక్షించుకొని అవసరమైన మందులు ఉచితంగా పొందాలని కోరారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో సచివాలయ పరిధిలో మొత్తం 416 మంది వైద్య సేవలు వినియోగించుకున్నారని తెలిపారు. ముందుగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో ప్రజలు కేవలం 250 మంది టోకన్లో నమోదు చేసుకున్నారని కానీ అప్పటికప్పుడు స్థానిక సచివాలయ పరిధిలోని గ్రామ ప్రజలు మరింతగా పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలు సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. అంతేకాకుండా ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చినటువంటి ప్రజలకు అధికారులకు సిబ్బందికి అందరికి అవసరమైన సౌకర్యాలతో పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినటువంటి మండల ఎంపీపీ వెంకట లక్ష్మమ్మ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సహాయ సహకారాలు అందించిన వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వినర్ లు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను మంత్రి పదవినుంచి బర్తరఫ్ చేసి రైతులకు న్యాయం చేయాలి




**భీమవరం అక్టోబర్ 3 శ్రీచక్ర**

ఉత్తరప్రదేశ్ లోని లఖింపూర్ ఖేరీలో రైతాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు కోరుతూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న రైతులపైకి కారుతో దూసుకువెళ్ళి నలుగురు రైతులను కిరాతకంగా హత్య చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని, ఈదుర్ఘటనలో ప్రధాన కుట్రదారుడుగా వున్న కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను మంత్రి పదవినుంచి బర్తరఫ్ చేసి రైతులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఉండిలో లఖింపూర్ ఖేరీ ఘటనలో నలుగురు రైతులను కారుతో త్రొక్కి చంపేసిన దోషులపై కఠిన చర్యలు కోరుతూ అఖిల భారత రైతు,కార్మిక సంఘాల సమన్వయ కమిటీ దేశ వ్యాపిత పిలుపుమేరకు మంగళవారం ఉండిలో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ లఖింపూర్ ఖేరీలో రైతులపై మారణకాండకు బాధ్యులైన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.స్వామి నాధన్ కమిషన్ సిఫారసులు అమలు చేసి రైతాంగ ఆత్మహత్యలు నివారించాలని, రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వరి, గోధుమ లకు క్వింటాలుకు 2500వందల రూపాయల కనీస మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు జెఎన్వీ గోపాలన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతూ రైతాంగానికి తీవ్ర హాని తలపెడుతుందన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.వ్యవసాయ పంటలకు కనీస మద్దతుధర ఇవ్వకుండా రైతులను వేధిస్తుందన్నారు. కారుతో త్రొక్కి నలుగురు రైతులను చంపేసిన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని, ఆశిష్ మిశ్రా ఇతర దోషులపై కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కలిశెట్టి వెంకట్రావు, రైతు సంఘం నాయకులు ధనికొండ శ్రీనివాస్, సనపల శ్రీనివాస్, కోన గొల్లయ్య, ఏఐటీయూసీ నాయకులు పున్నాని అప్పారావు, కలిశెట్టి శ్రీను, మంతెన కృష్ణ, నమ్మి రాజు, కోటిపల్లి అచ్చిరాజు, తదితరులు ఈకార్యక్రమానికి నాయకత్వం వహించారు.

# సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భీమవరంలో బ్లాక్ డే. కార్యక్రమం




**భీమవరం అక్టోబర్3 శ్రీ చక్ర**

మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి రైతుల మృతికి కారకులైన మంత్రిని పదవి నుండి తొలగించకపోతే రానున్న రోజుల్లో మోడీ తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు ప్రభుత్వాన్ని హెచ్చరించా రు.సంయుక్త కిసాన్ మోర్చా అక్టోబర్ మూడు బ్లాక్ డే కార్యక్రమం ఇచ్చిన పిలుపులో భాగంగా భీమవరం సిఐటియు కార్యాలయం నుండి ప్రదర్శనగా ప్రకాశం సెంటర్ వరకు చేరుకుని నల్లజెండాలతో నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటియు జిల్లా కార్యదర్శి బి వాసుదేవరావు అధ్యక్షత వహించారు ఈ సభలో అఖిలభారత అగ్రగామిక కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు లంకా కృష్ణమూర్తి ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు చల్లబోయిన రంగారావు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ లో మాట్లాడుతూ 2021 అక్టోబర్ 3న లికింపుర్ ఖేర్ లో శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులపై దుర్మార్గంగా కారుతో తొక్కించి చంపిన ఆశీ స్ మిశ్రా బయట తిరుగుతూ ఉంటే నాడు రైతులపై పెట్టిన తప్పుడు కేసులు చుట్టూ తిరిగే దుస్థితి ఉందన్నారు కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడి శెట్టి రామాంజనేయులు టి యు సి సి జిల్లా ప్రధాన కార్యదర్శి దండు శ్రీనివాసరాజు పి పి ఎస్ ఎస్ జిల్లా కన్వీనర్ ఎం వైకుంఠ రావు రైతు సంఘం నాయకులు చల్లబోయిన వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ రైతుల పోరాటానికి తలొగ్గి 3 చట్టాలు రద్దు చేస్తానని చెప్పిన మోడీ నేటికీ హామీ లు అమలు చేయడంలో మీనవేషాలు లెక్కిస్తున్నారన్నారు ఇప్పటికైనా రైతులపై పెట్టిన తప్పుడు కేసులు రద్దు చేయాలని అజయ్ మిశ్రాను బర్త్రఫ్ చేయాలని చేయాలని డిమాండ్ చేస్తారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇంజె టి శ్రీనివాస్ బంగారు వరలక్ష్మి డి నాగు డి త్రిమూర్తులు ఎం మునియ్య కే సూరిబాబు బాబురావు కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డిగూడెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష

పేదల పక్షపాతి ముఖ్యమంత్రి.

- గ్రామ సర్పంచ్ సైదు శ్రీనివాసరావు

**వీరవాసరం అక్టోబర్ 3 శ్రీ చక్ర**

పేద ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో ఉత్తమమైనదని వడ్డుగూడెం గ్రామ సర్పంచ్ సైదు శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం వీరవాసరం మండలం వడిగూడెం గ్రామపంచాయతీ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ సైదు శ్రీనివాసరావు ప్రారంభించారు . ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం మా గ్రామానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.గ్రామంలో సుమారు 500 మందికి ఆరోగ్యపరిషం



నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సైదు శ్రీనివాసరావు ఎంపీడీవో జ్యోతి, ఏం సి చైర్మన్ కోటిపల్లి బాబు సర్పంచులు చికిలే మంగతాయారు వీరవల్లి శ్రీనివాసరావు, గూడూరు ఓంకారం అండలూరు



కోఆపరేటివ్ బ్యాంక్ చైర్ పర్సన్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మానుకొండ ప్రదీప్, మండల వైసీపీ కన్వీనర్ కడలి ధర్మారావు, ఏం సి డైరెక్టర్ మతల కాశి, ఎంపీటీసీ సభ్యులు బొల్లంపల్లి శ్రీనివాస చౌదరి నూకల కనకారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు ఓటర్ల జాబితా సవరణ పక్కాగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**భీమవరం: అక్టోబర్ 03,శ్రీ చక్ర**

ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు ఓటర్ల జాబితా సవరణ పక్కాగా నిర్వహించడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి మంగళవారం ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమం - 2024, రాజకీయ పార్టీలు సమర్పించిన క్లెయిమ్‌లు అభ్యంతరాలు, అనోమలీస్, చనిపోయిన, డూప్లికేట్, బదిలీ చేయబడిన, నకిలీ ఓటర్ల జాబితాల వెరిఫికేషన్, ఎపిక్ కార్డ్ జనరేషన్, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ కె. క్రిష్ణ వేణి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 06.01.2022 నుండి 78,568 ఓటర్ల తొలగింపులు జరగగా, అన్నింటిని పునఃపరిశీలన చేయడం జరిగిందని, ఎలాంటి ఇబ్బంది లేకుండా పునఃపరిశీలన పూర్తి చేశామన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం -2024లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి అనర్హుల ఓటర్లకు సంబంధించి అందిన ఫిర్యాదులు పరిశీలన పూర్తి చేయడం జరిగిందని వివరించారు. అలాగే ఫారం - 6, 7, 8 లకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా పరిశీలనను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటి సర్వే పూర్తిస్థాయిలో భాగంగా షిఫ్టెడ్, అనోమలీస్, జంక్ క్యారెక్టర్స్ కి సంబంధించి పరిశీలన చేస్తున్నామన్నారు. పెండింగ్ ఉన్న వాటి పరిశీలన త్వరితగతిన చేపడతామని వివరించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎపిక్ కార్డుల జనరేషన్ చేపట్టామన్నారు. జిల్లాకు కొత్తగా ఈవీఎంలు రావడం జరిగిందని, వాటికి సంబంధించి స్కానింగ్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్స్ (ఏటిపి) ఆఫ్ ఈవీఎంలో భాగంగా బెల్ కంపెనీ నుంచి వచ్చిన ఇంజనీర్లు ఈవీఎంలను పరిశీలించారన్నారు.



వీవీప్యాట్స్ ను కూడా ఇంజనీర్లు పరిశీలించడం జరుగుతుందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులకు ఎప్పటికప్పుడు అన్ని వివరాలను తెలియజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులకు పునఃపరిశీలన, ఫిర్యాదుల పరిశీలన, ఈవీఎంల యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్స్ (ఏటిపి), తదితర అన్ని రకాల వివరాలపై రిపోర్ట్ లు ఎప్పటికప్పుడు అందజేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్వో కె.కృష్ణవేణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె.సంగీత్ మాధుర్, భీమవరం ఆర్డీవో దాసిరాజు, నియోజకవర్గాల ఈఆర్వోలు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాయకుదురు పంచాయతీ వద్ద గ్రామసభ

- సర్పంచ్ గెడ్డం భారతిఆధ్వర్యంలో



**వీరవాసము అక్టోబర్3 శ్రీ చక్ర**

రాయకుదురు గ్రామంలో పంచాయతీ ఆఫీస్ వద్ద మంగళవారం సర్పంచ్ గెడ్డం భారతి భాస్కరరావు అధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించటం జరిగింది. ఈ కార్ర్యమానికి సెక్రటరీ పి.దుర్గా ప్రసాద్ , నాటక కళా పరిషత్ అద్యక్షులు గోపాలకృష్ణ, రాధాకృష్ణ , వార్డు సభ్యులు, తనేటి ప్రసాద్ , ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ, సచివాలయం, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్స్, డ్వాక్రా సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువత ముందుచూపుతోటే మాదక ద్రవ్యాల నియంత్రణ సాధ్యం..

సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.అశోక్..




**ప్రత్తిపాడు: అక్టోబర్ 3 (శ్రీ చక్ర)**

విద్యార్థి యువత ముందు చూపుతోటే మాదక ద్రవ్యాల నియంత్రణ సాధ్యమని ప్రత్తిపాడు సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.అశోక్ అన్నారు.ప్రత్తిపాడు నైపుణ్య డిగ్రీ కళాశాలలో ప్రత్తిపాడు నందు మాదక ద్రవ్యాలు నిర్మూలనకు కాలేజీ విద్యార్థులతో కలిపి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినదని ప్రత్తిపాడు సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి అశోక్ తెలిపారు. విద్యార్థి యువత ముందు చూపుతోటే మాదకద్రవ్యాల నియంత్రణ సాధ్యమని మండల కేంద్రంలోని నే పుణ్య కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. నేటి సమాజంలో చిన్న వయసులోనే యువత మాదక ద్రవ్యాలు, మత్తు పానీయాలు, నిషేధిత గంజాయి లాంటి మత్తు మందులు తీసుకుంటూ తమ చక్కటి ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవడంతో పాటు కుటుంబ వ్యవస్థ కూడా ఆగం కావడానికి కారణం అవుతున్నారన్నారు. ప్రతి విద్యార్థి మంచి మార్పు చూపించి యువజన, విద్యార్థి సంఘాలు సామాజిక బాధ్యతతో విద్యార్థులకు మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పించేందుకు ఇలాంటి సేవ కార్యక్రమం నిర్వహించడం అభినందించ దగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెబ్ ఎస్ఐ బి. శ్రీనివాస రావు, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న దొర, కృష్ణార్జున, దొరబాబు, రాజు,రాంబాబు, వెంకటేశ్వర రావు, జ్యోతి, నైపుణ్య కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు,

# రైతులుకు సహకారం అందిస్తూ కృషి చేయాలి..



**ప్రత్తిపాడు: అక్టోబర్ 3 (శ్రీ చక్ర)**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అధ్యక్షులు డైరెక్టర్లు రైతాంగ సమస్యల పట్ల రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు పట్ల పూర్తిస్థాయిలో సహకరించేందుకు కృషి చేయాలని మండల జెసిఎస్ చైర్మన్ రామిశెట్టి చినబాబు పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామ సొసైటీ “నూతన డైరెక్టర్లగా ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు నియమించిన, అట్టికె సత్యనారాయణ,బరే రాజబాబు, సుంకర దత్తుడు సూరిబాబు, శ్రీవల్లి ను సత్కరించి, అభినందనలు తెలియజేశారు. సొసైటీలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ప్రత్తిపాడు మండల కన్వీనర్ పంచాధి వీరబాబు, గృహ సారధి ఇన్చార్జ్ రామిశెట్టి నాని, సొసైటీ చైర్మన్ కోప్పన గంగారావు,సోసైటీ స్టాఫ్, మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు అదృశ్యం

**తిరుపతి,అక్టోబరు 3, ( శ్రీ చక్ర)**

తిరపతి నగరంలో మరో బాలుడు అదృశ్యమయ్యాడు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ లోని ఫ్లాట్ ఫారం -3 వద్ద ఘటన జరిగింది. బాలుడి కుటుంబికులు తిరుమలలో శ్రీవారి దర్శనానంతరం తిరుగు ప్రయాణం కోసం తిరుపతిలోని చెన్నై బస్ స్టాప్ వద్ద సేదతీరుతున్నప్పుడు ఘటన జరిగింది. తెల్లవారుజామున రెండు, రెండున్నర గంటల మధ్య బాలుడు తప్పిపోయినట్లు గుర్తించారు. చెన్నై, వరసవక్కం ప్రాంతానికి ,కు చెందిన రామస్వామి చంద్రశేఖర్ కుమారుడు అరుల్ మురుగన్ (2) గా గుర్తించారు. బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద కేన్సస్ హోటల్ వైపు వెళ్లినట్టు సిసి పుటేజ్ లో రికార్డ్ అయింది. బాలుడి బంధువులు పోలీసులను ఆశ్రయించడంతో ఈస్ట్ పోలీసులు గాలింపు జరుపుతున్నారు.

# యంయం వాడలో మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయండి

బిజెపి ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు యతీష్

**శ్రీకాళహస్తి అక్టోబర్ 3 ( శ్రీచక్ర ) :**
శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని యం యం వాడలో మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయాలని బీజేపీ ఏస్ సి సెల్ టవన్ అధ్యక్షులు గదిపాకుల యతీష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు మంగళవారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు రమేష్ బాబును కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎంఎంవాడలో సుమారు 20ఏళ్లుగా మురగునీటి సమస్య ఉందన్నారు. యం యం వాడలోని సైడ్ కాలవలు మురికి నీరు నిలవలతో దుర్గంధమైన వాసన వెదజల్లుతున్నది ఇంటి నుంచి బయట వస్తే మురికి నీరు వాసన భరించలేకు న్నాము దోమలు ఎక్కువగా ఉన్నందువలన విష జ్వరాలు అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నది. ఆరుమాను మాతమ్మ ఆలయం వద్ద కూడా మురుగు నీటి సమస్య అధికంగా ఉందన్నారు. అధికారులు ఇకనైనా స్పందించి కాలువలు ఏర్పాటు చేసి మురగునీటి సమస్య లేకుండా చేయాలని వారు కోరారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో బీజేపీ


ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదిపాకుల యతీష్,బాలరాజు, భరత్, నాగరాజ్, శ్రీహరి, నగేష్, సశాంత్, శశి, ధోని తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో అధికారుల దృష్టికి పలు సమస్యలు

**వరదయ్యపాలెం, అక్టోబర్03( శ్రీ చక్ర).**
వరదయ్యపాలెంసచివాలయము1ఆవరణలో గ్రామ సభ ను సర్పంచ్ జ్యోతి అధ్యక్షతన ఈఓ బసిరెడ్డి ఆధ్వర్యంలోనిర్వహించారు.మూడు రోజుల ముందుగా మైక్ అనౌన్స్మెంట్ ద్వారా,వాలంటీర్ ల ద్వారా,ప్రజలకు తెలియజేయడం వలన పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొనడం హర్షించదగ్గ విషయం అని ఈఓ బసిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా పంచాయతీకి సంబందించిన 2023-24 లో ఇప్పటి వరకు జమ ఖర్చులను ఈఓ బసిరెడ్డి చదివి వినిపించారు. అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఎంపిక కాబడిన లబ్ధిదారులు,ప్రజా ప్రయోజనం కొఅకు చేపట్టిన, చేపట్టబోతున్న,పనులపై చర్చించి ఆమోదం తెలిపారు.శాఖా పరమైన అంశాలపై ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వెలుగు సంఘాలకు సంబందించిన అన్ని గ్రూప్ లకు సున్నా వడ్డీ అందలేదని ఇంచార్జి ఏపీఎం లక్ష్మయ్య ను మహిళల సంఘాలు ప్రతినిధులు ప్రశ్నించగా,వాయిదాల పద్ధతిలో అందుతుందని లక్ష్మయ్య మహిళలకు తెలిపారు సమయం, సందర్బం లేకుండా విధ్యుత్ కోతలు విధిస్తున్నారని, దీనివల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈఓ దృష్టికి తీసుకెళ్లాగా, సదరు సమస్యను సంబంధిత శాఖకు తెలియజేసి, పరిష్కారం కొఅకు కృషి చేస్తామని ఈఓ తెలిపారు.ఇంటి స్థలాలు,ఇంటి పట్టాలు గురించి పలువురు ప్రశ్నించారు.వీధి దీపాలు వెలిగే విధంగా చూడాలి అని వరదయ్యపాలెం హరిజనవాడకు చెందిన మహిళలు ఈఓ ద్రుష్టికి తీసుకోచ్చారు.వెంటనే చేస్తానని హామీ ఇచ్చారు.ఈ గ్రామసభకు సచివాలయ సిబ్బంది,వాలంటీర్ లు,వార్డు మెంబెర్ మునిభూషణమ్మ,దొడ్డి సిద్దలయ్య,కల్లూరు మోహన్,ఓజిలి దశరదయ్య,గ్రామస్తులు, పాల్గొన్నారు.

**అభివృద్ధి ఎక్కడ అంటూ ప్రశ్నలు.**
స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి రెండేళ్లు దాటింది.వరదయ్యపాలెం టౌన్ కి సంబంధించి తుడా ద్వారా డ్రైనేజీ కి ఫండ్స్ వచ్చాయి కొందరు అన్నారు.కొలతలు కూడా తీసుకున్నారు.గ్రంధాలయం కడుతున్నాము అన్నారు.డ్రైనేజీ నిర్మాణం మాట దేవుడెరుగు,గ్రంధాలయం కడుతూనే ఉన్నారు.మింగ మెతుకు లేదు కానీ మీసాలకి సంపెంగి నూనె అన్న చందాన మండలం పరిస్థితి.ఎంపీడీఓ,రెవిన్యూ, తెలుగుగంగ మొదలగు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఉన్న స్థలల్లో ఇప్పటివరకు సెంటూ భూమి కూడా కబ్జా



కాలేదు.కబ్జా అవుతుందేమో అని చెబుతూ దురుద్దేశంతో ప్రజాధానం దుర్వినియోగం చేస్తూ సుమారు 20 నుండి 25 లక్షల రూపాయల వ్యయంతో ఆగ మేఘాలమీద ప్రహరీ గోడ కట్టి బిల్లు కూడా మంజూరుచేసుకున్నారు.ఉపయోగం లేని గోడకి ఖర్చు పెట్టిన డబ్బులతో ఎంతో కొంత డ్రైనేజి సమస్యలను తీర్చి ఉండొచ్చు కదా అని కొందరు అభిప్రాయపడ్డారు.వరదయ్య పాలెం ప్రధాన రహదారి పక్కన ఉన్న ఇళ్లల్లో సెప్టిక్ ట్యాంక్ లు ఓవర్ ఫ్లో అయ్యి,రోడ్ల మీదకి వదులుతున్నారు.(వాన నీటిని తలపించే డ్రైనేజీ నీరు వాహనాలు వచ్చి పోయేటప్పుడు తుంపర్లు మనుషులు మీద పడటంతో తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు).ఇవన్నీ అడుగుతారని కాబోలు మేజర్ పంచాయతీలో గ్రామ సభకు మండల ఉన్నత అధికారులు హాజరు కాలేదేమో అని పలువురు చర్చించుకున్నారు.

# పాఠశాల గ్రంథాలయానికి ప్రజా ప్రగతి ట్రస్ట్ చేయూత

**వరదయ్యపాలెం, అక్టోబర్03( శ్రీ చక్ర).**
తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలోనిచెన్నవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయాన్ని బలోపేతం చేయడంలో భాగంగా మండల విద్యాశాఖాధికారి సరస్వతి చేతులమీదుగా ప్రజాప్రగతి ట్రస్టు గ్రంథాలయ పుస్తకాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సరస్వతి మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని, దాని కొరకు పాఠశాల సమయసారిణిలోని గ్రంథాలయ పుస్తకపఠన పీరియడ్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. ప్రజాప్రగతి ట్రస్టు కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పిల్లలందరికీ వారి స్థాయిల ఆధారంగా ఆరు స్థాయిలలో తెలుగు మరియు ఇంగ్లీషు మాధ్యమాలలో పుస్తకాలు అందించడం జరిగిందని, వాటిని పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియజేశారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశికుమార్ పాఠశాలకు మాట్లాడుతూ గ్రంథాలయ పుస్తక పఠనం పిల్లల్లో పఠనాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేస్తూ, పాఠశాలకు చేయూతనందించిన




ప్రజాప్రతిష్ట వారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి మరింత సహకారాన్ని అందించే దాతలు ముందుకు రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పుష్పజ్యోతి, ప్రజా ట్రస్టు క్లస్టర్ కోఆర్డినేటర్లు మరియు వాలంటీర్ అనూష పాల్గొనడం జరిగింది.

# ముందుగా సంతకాలు చేయండి,తీరికగా తీర్మాణం వ్రాసుకుంటాం

గ్రామసభలో వెలుగు సిబ్బంది పనితీరు.

**వరదయ్యపాలెం, అక్టోబర్03( శ్రీ చక్ర).**
వరదయ్యపాలెం మేజర్ పంచాయతీ,సచివాలయం1 ఆవరణలో గ్రామసభను నిర్వహించారు.ఈ సమావేశంలో విచిత్ర సంఘటన చోటు చేసుకుంది.డ్వాక్రా మహిళలకు సంబందించిన ఓ పుస్తకంలో ఎలాంటి తీర్మాణం వ్రాయకుండనే ఓ సంఘమిత్ర,గ్రామ సభకు విచ్చేసిన వారి దగ్గర నుండి సంతకాలు సేకరించారు.ఇది సరైన పద్ధతి అంటారా అన్న ప్రశ్నకు సమాధానం లేదు.ఇదేమిటి ఇలా చేస్తున్నారని ప్రశ్నించగా సంతకాలు పెట్టుకున్నాక, తీరికగా తీర్మాణం వ్రాసుకుంటామని చెప్పారు.అక్కడ ఉన్న అధికారులు ఈ ప్రక్రియను చూసి ఆశ్చర్యపోయారు.ఇప్పటికే వెలుగులో అనేక అవకతవకలు జరిగినప్పటికీ,ఇలా వ్యవహరించడమేమి టని పలువురు అభిప్రాయపడ్డారు. జనం మధ్యలో ఉన్నప్పుడే ఇలా ఉంటే,ఇక కార్యాలయంలో వీరి రికార్డుల నిర్వహణ ఎలా ఉంటుందో అన్న విషయం గ్రహించగలరు.ఇలాంటి పనులు అవగాహన లోపంతో చేస్తున్నారా,లేక మనం ఎంచేసిన అడిగే వారు లేరని చేస్తున్నారా అన్న అనుమానం వ్యక్తమవుతుంది.ఏది ఏమైనప్పటికి వెలుగు కార్యాలయములో కొందరి పనితీరు మారాలి అనడానికి ఇది చక్కని ఉదాహరణ. ఇలాంటి వారిపై చర్యలు చేపట్టాలి.ఇకనైనా అధికారులు రికార్డుల నిర్వహణ, రికార్డుల భద్రత తదితర విషయాల పై



వెలుగు కార్యాలయంలోని సిబ్బందికి, సంఘమిత్రల కు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఆంధ్రప్రదేశ్ శాసనమండలి స్పీకర్ తమ్మినేని సీతారాం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం. దర్శించుకున్నారు.

**శ్రీకాళహస్తి అక్టోబర్ 3 ( శ్రీచక్ర ) :**
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ జ్ఞాన ప్రసన్నాంబిక సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి , ధర్మకర్తల మండల అధ్యక్షులు అంజూర తారక శ్రీనివాసులు మరియు సభ్యులు పాల్గొన్నారు




# రీసర్వే పనుల్లో రెవిన్యూ సిబ్బంది నిమగ్నం

**వరదయ్యపాలెం, అక్టోబర్3( శ్రీ చక్ర)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే కార్యక్రమం వరదయ్యపాలెం మండలం,కువ్వాకొల్లి గ్రామంలో రీసర్వే పనుల్లో సర్వేయర్ లు నిమగ్నమాయ్యారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను చేరుకునే దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు. స్థానిక తహశీల్దార్ గౌరీ శంకర్ రావు ఆదేశాల మేరకు,మండల సర్వేయర్ వెంకటరమణ ఆధ్వర్యంలో రీసర్వే కార్యక్రమం నిర్వహించారు.ఈ రీసర్వేలో ఇంచార్జి విఆర్ఓ హనీఫ్,సర్వేయర్లు మునీంద్ర,జయసాయి,దుర్గా ప్రసాద్,విఆర్ఏ లు హరి,పుట్టయ్య,ఆనంద్,రవీంద్ర పాల్గొన్నారు.



# నాటు సారా నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు..



**ప్రత్తిపాడు: అక్టోబర్ 3 ( శ్రీ చక్ర )**
నాటు సార నియంత్రణ కోసం ప్రత్యేకమైన చర్యలు చేపట్టి కట్టడి చేస్తున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.అశోక్ వెల్లడించారు. మంగళవారం ఈ వివిధ కేసుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ అశోక్ తెలిపారు. కాకినాడ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ కాజల్ఆదేశాల ప్రకారం ప్రత్తిపాడు స్థానిక సెబ్ స్టేషన్ పరిధిలో గల ప్రత్తిపాడు మండలం మరియు ఏలేశ్వరం మండలంలో విస్తృతంగా దాడులు చేసి పెదశంకర్లపుడి అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీ పులిసిన బెల్లపు వూటను ధ్వంసం చేసి మరియు 10 లీ నాటు సారాయి నీ స్వాధీన చేసుకుని సూరంపూడి శ్రీను,పెదశంకర్లపూడి అను వ్యక్తిపై పరారీ కేసు నమోదు చేసినారు, తదుపరి ఏలేశ్వరం మండలంలో సిరిపురం గ్రామంలో కోట లక్ష్మి సిరిపురం అను స్త్రీ వద్ద 05 లీ నాటు సారాయి తో కేసు నమోదు చేయడమైనది, తదుపరి పెదశంకర్లపూడి నాటు సారాయి కాచుటకు సూరంపూడి రామక్రిష్ణ అను వ్యక్తిని నల్లబెల్లం సరఫరా చేసి పరారీ అయిన కొరుప్రోలు గోపాల్ కృష్ణ అను వ్యక్తి నీ పరారీ కేసులో అరెస్టు చేయడం జరిగినది, తదుపరి ఏలేశ్వరం లో నాటు సారాయి, బెల్లపు వూట ల కేసు లో పరారైన గెడ్డద బాలరాజు ను అరెస్టు చేయడం అయినది . ఈ దాడుల్లో మరియు కార్యక్రమంలో సెబ్ ఎస్సై బి. శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్. వెంకన్న దొర , ఎల్.కృష్ణార్జున, కానిస్టేబుల్స్. అర్. దొరబాబు, ఏ.రాజు, రాంబాబు, వెంకటేశ్వరరావు,జ్యోతి, పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధించాలి

-ఎస్ ఆర్ కె ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు!



**భీమవరం అక్టోబట్ 3 శ్రీ చక్ర:**
విద్యార్థులు విద్యతో పాటు కళా, సాంస్కృతిక ,క్రీడా రంగాలలో విజయాలు అంది పుచ్చుకోవాలని భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు అన్నారు. కళాశాల ఈసీఈ విద్యార్థి కే పాండు కళాశాలలో నిర్మించిన మహస్సు షార్ట్ ఫిలిం కు జాతీయస్థాయి పోటీలలో నాలుగు అవార్డులు సొంతం చేసుకున్న సందర్భంగా షార్ట్ ఫిలిం హీరో కే పాండును ఆయన బృందాన్ని మంగళవారం కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా షార్ట్ ఫిలిం హీరో కె పాండు మాట్లాడుతూ మహస్సు షార్ట్ ఫిలింలో తను బెస్ట్ యాక్టర్స్ విభాగంలో మూడవ స్థానంలోనూ, హీరోయిన్ జై లోకేశ్వరి బెస్ట్ యాక్టర్స్ విభాగంలో రెండో స్థానంలోనూ అవార్డులు అందుకున్నట్లు చెప్పారు. అదే విధంగా బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ క్రైమ్ థిల్లర్ స్టోరీ అవార్డులను కూడా తమ షార్ట్ ఫిలిం సొంతం చేసిందని చెప్పారు. ఈ షార్ట్ ఫిలిం తో తానకు ఇతర చిత్రాల్లో దర్శక విభాగంలోని, నటన విభాగంలోనూ నటించే అవకాశం లభించిందన్నారు. . ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణ%శీ%రాజు మాట్లాడుతూ షార్ట్ ఫిలింలో నటించిన తమ కళాశాల విద్యార్థులు శ్రీరామ్ సాయిరాంలను కూడా అభినందించారు. కళాశాల క్యాంపస్ లో తీసిన షార్ట్ ఫిలిం కు జాతీయ స్థాయి అవార్డులు రావడం పట్ల విద్యార్థి బృందాన్ని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ కళాశాలలో ఫిలిం క్లబ్ కూడా ఏర్పాటు చేశామన్నారు.

# శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో జరిగిన 20 లక్షల రూపాయలు అవినీతిపై విచారణజరపాలి.

**శ్రీకాళహస్తి అక్టోబర్ 3 ( శ్రీచక్ర ) :**
శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో జరిగిన 20 లక్షల రూపాయలు అవినీతిపై విచారణచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ యం. రమేష్ బాబు గారికి సి పి ఐ పార్టీ అధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జారింది.



# షూటింగుకు ముందే 95 కోట్ల ఆఫర్

మొన్నటి దాకా పెద్దగా ఎవరూ పట్టించుకోని బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో సన్నీడియోల్ దశ ఒక్కసారిగా తిరిగిపోయింది. మొహం చాటేసిన దర్శకులు, నిర్మాతలు క్యూ కడుతున్నారు.అడ్వాన్సులు ఇచ్చేందుకు వెంటపడుతున్నారు. ఇదంతా గదర్ 2 మహత్యమే. అతి పెద్ద హిందీ బ్లాక్ బస్టర్స్ లో ఒకటిగా పేరు తెచ్చుకున్న ఈ క్లాసిక్ సీక్వెల్ తర్వాత సన్నీ చేయబోయే సినిమాల లిస్టు పెరుగుతోంది. అమీర్ ఖాన్ నిర్మాతగా రాజ్ కుమార్ సంతోషి దర్శకత్వంలో ఓ భారీ బడ్జెట్ చిత్రానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో స్పెషల్ ఏమనేగా మీ డౌట్. అక్కడికే వద్దాం. సన్నీ డియోల్, రాజ్ కుమార్ సంతోషి కాంబోలో మూడు సినిమాలు వచ్చాయి. అవి దామిని, ఘాయల్, ఘాతక్. అన్నీ సూపర్ డూపర్ హిట్లే. 1996 తర్వాత మళ్ళీ ఈ కాంబో సాధ్యపడలేదు. ఏవో విబేధాల వల్ల తిరిగి కలుసుకునే ప్రయత్నాలు చేయలేదు. పాతికేళ్ల తర్వాత చేతులు కలపబోతున్నారు. టైటిల్ గా 'జిస్నే లాహోర్ నహీ దేఖా'ని పరిశీలిస్తున్నారు. ఇది అస్గర్ వజాహట్ రాసిన నవల ఆధారంగా రూపొందనుంది. 1947 ఇండియా పాకిస్థాన్ విభజన టైంలో లక్నో నుంచి లాహోర్ వెళ్లిన శరణార్థుల విషాద పరిణామాల చుట్టూ తిరిగే కథగా దీన్ని రాసుకున్నారట. ఇంచుమించు గదర్ లైనే ఇది. కాకపోతే కమర్షియల్ టచ్ కన్నా సీరియస్ ఇష్యూస్ ఎక్కువగా ఉంటాయి. ప్రాజెక్ట్ లాక్ చేసుకున్న వెంటనే జీ5 సంస్థ నుంచి 95 కోట్లకు ఓటిటి డీల్ వచ్చిందని ముంబై టాక్. అయితే ఇంకా మంచి రేట్ వస్తుందనే ఉద్దేశంతో అమీర్ ఖాన్ ఇంకా ఎస్ చెప్పలేదట. అసలు గదర్ 2 బడ్జెటే ఎనభై కోట్లు దాటలేదు. అలాంటిది ఇప్పుడు ఇంత మొత్తమంటే విశేషమే. వచ్చే జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టబోతున్నారు. సౌత్ లో కమల్ హాసన్, రజనీకాంత్ లు అద్భుతమైన కంబ్యాక్ ఇచ్చినట్టు అక్కడ షారుఖ్ ఖాన్ తో పాటు సన్నీ డియోల్ తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు.



# కిక్కు దేవర ఇస్తే ట్రెండింగ్‌లో వార్-2

ఎన్టీఆర్ అభిమానుల దృష్టి ప్రస్తుతం ప్రధానంగా దేవర మూవీ మీదే ఉంది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఈ ఏడాది ఆరంభంలో దేవర సెట్స్ మీదికి వెళ్లిన సంగతి తెలిసిందే.ప్రి ప్రొడక్షన్ వర్క్ భారీగా ఉండటం వల్ల, ఆచార్య తర్వాత కొరటాల శివ ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల ఈ సినిమా సెట్స్ మీదికి వెళ్లడంలో ఆలస్యమైంది. ఐతే మొదలైన దగ్గరనుంచి ఎక్కువగా విరామం లేకుండా షూటింగ్ చేస్తున్నారు. చకచకా షెడ్యూళ్లు అయిపోతున్నాయి. అనుకున్నట్లే వచ్చే ఏడాది ఏప్రిల్ 5న పాన్ ఇండియా స్థాయిలో భారీగా ఈ సినిమాను రిలీజ్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. తాజాగా ఒక భారీ అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్ తీసింది దేవర టీం. దీని గురించి సినిమాటోగ్రాఫర్ రత్నవేలు సోషల్ మీడియాలో ఒక పోస్టు కూడా పెట్టాడు. అది ఎన్టీఆర్ అభిమానులకు గూస్ బంప్స్ ఇచ్చింది. దీంతో దేవర ట్విట్టర్లో ట్రెండ్ అవడం మొదలుపెట్టింది. కానీ అంతలోనే ఆ హ్యాష్ ట్యాగ్‌ను వార్-2 డామినేట్ చేయడం మొదలుపెట్టింది. ఈ రోజంతా ట్విట్టర్లో ట్రెండింగ్ వార్-2నే. దీన్ని ట్రెండ్ చేస్తున్నది బాలీవుడ్ వాళ్లు కాదు. ఎన్టీఆర్ అభిమానులే. అందుక్కారణం వార్-2 గురించి అప్‌డేట్ బయటికి రావడమే. ఈ చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ మంగళవారం హైదరాబాద్‌కు వచ్చాడు. దేవర సెట్స్‌లోనే అతను ఎన్టీఆర్‌ను కలిసినట్లు సమాచారం. అతి త్వరలోనే వార్-2 షూట్ మొదలవుతుందని తెలుస్తోంది. ప్రస్తుతం ఆ సినిమా ప్రి ప్రొడక్షన్ పనులు జోరుగా జరుగుతున్నాయి. తారక్‌కు తన పాత్ర, కథ గురించి కొంత బ్రీఫింగ్ ఇచ్చి




షూట్ కోసం ప్రిపేరయ్యేలా చేసేందుకే అయాన్ హైదరాబాద్ వచ్చినట్లు తెలుస్తోంది.

## పూరికి మేలుకొలుపు పాడిన స్కంద

మాస్‌లో పట్టు సాధించాలని చాలా బలంగా ప్రయత్నిస్తున్న రామ్ కు వరసగా ది వారియర్, స్కందలు పెద్ద షాక్ ఇచ్చాయి. మార్కెట్ పెరగాలంటే కమర్షియల్ స్కేల్ పెంచుకోవడం ఒకటే మార్గమని గుర్తించి దానికి అనుగుణంగానే అడుగులు వేస్తున్న రామ్ సంగతేమో కానీ ఇప్పుడీ ఫలితం పూరి జగన్నాథ్ కి మేలుకొలుపు పాడింది.ఇస్మార్ట్ శంకర్ కి కొనసాగింపు డబుల్ ఇస్మార్ట్ ని శరవేగంతో పూర్తి చేసే పనిలో పడ్డ పూరికి మితిమీరిన మాస్ తో రామ్ మీద అనవసర ప్రయోగం చేస్తే ప్రేక్షకులు అంగీకరించరనే క్లారిటీ వచ్చింది. ఏదైనా తనకు తగ్గట్టు టోన్ చేస్తేనే కనెక్ట్ అవుతామనే సందేశం జనం ఇచ్చారు. ఇంకా షూటింగ్ బోలెడు బాలన్స్ ఉన్న డబుల్ ఇస్మార్ట్ లో ఇప్పటిదాకా తీసింది కాకుండా ఇకపై తీయబోయే దాన్ని మరోసారి విశ్లేషించుకోవాల్సిన అవసరం పడింది. ఇస్మార్ట్ శంకర్ నాటి పరిస్థితులకు ఇప్పటికి చాలా మార్పు వచ్చింది. అది ఆడి వెళ్ళిపోయాక కరోనా వచ్చింది. జనాల అభిరుచుల్లో, మార్కెట్ పరిస్థితుల్లో బోలెడు చేంజ్ కనిపిస్తోంది. దానికి అనుగుణంగా పూరి మెప్పించాల్సి ఉంటుంది. పైగా సంగీతం విషయంలో తమన్ నిరాశపరచడం స్కంద ప్రీ రిలీజ్ హైప్ ని బాగా దెబ్బ కొట్టింది. మంచి ఆల్బమ్ పడకపోతే దాని ఎఫెక్ట్ నేరుగా అంచనాల మీద పడుతోంది. ఇక్కడ పూరి అలెర్ట్ కావాల్సిన అంశాలు కొన్ని ఉన్నాయి. ఓవర్ ది బోర్డ్ రామ్ హీరోయిజం వెళ్తోందా అనేది చెక్ చేసుకోవాలి. మణిశర్మ నుంచి బెస్ట్ సాంగ్స్ రాబట్టుకోవడానికి ఆయన్ని వేధించి అయినా సరే ఛార్ట్ బస్టర్స్ కంపోజ్ చేయించాలి. సంజయ్ దత్ లాంటి బ్యాకప్ దొరికాడు కాబట్టి లైగర్ లో మైక్ టైసన్ ని వృథా చేసుకున్నట్టు కాకుండా ఖరీదైన పొరపాట్లు లేకుండా చూసుకోవాలి.



# చెత్త అన్నారు 30 కోట్లు దాటించారు

లారెన్స్ కంగనా రౌనత్ కాంబోతో పి వాసు దర్శకత్వంలో రూపొందిన చంద్రముఖి 2 మీద క్రిటిక్స్ మాములుగా విరుచుకుపడలేదు. ఒక్కటంటే ఒక్క పాజిటివ్ రివ్యూ వస్తే ఒట్టు.ఒరిజినల్ వెర్షన్ కి సైతం టాక్ ఏమంత ఆశాజనకంగా లేదు. అయితే తమిళనాడులో మాత్రం మంచి వసూళ్లు నమోదు కావడం విచిత్రం. మొత్తం నాలుగు రోజుల వీకెండ్ కు గాను ఏకంగా ముప్పై కోట్ల గ్రాస్ దాటేసిందని కోలీవుడ్ ట్రేడ్ నుంచి వస్తున్న టాక్. లారెన్స్ మాస్ ఫాలోయింగ్, చంద్రముఖి బ్రాండ్ విలువ ఈ రెండూ పని చేసి ఫ్యామిలీ ఆడియన్స్ బాగానే చూస్తున్నారని అర్థమవుతోంది. ఇతర భాషల్లో మాత్రం ఈ సీక్వెల్ వాష్ అవుట్ అయిపోయింది. లెక్కలు బయటికి రావడం లేదు కానీ బ్రేక్ ఈవెన్ చేరుకోవడమే కష్టమనేలా ఉందని బయ్యర్లు చెబుతున్న మాట. మరి పక్క రాష్ట్రంలో ఆడేందుకు మరో కారణం కూడా ఉంది. పోటీగా వచ్చిన జయం రవి నయనతారల ఇరైవన్ కు దారుణమైన టాక్ వచ్చింది. విపరీతమైన హింసతో తీసిన సైకో కిల్లర్ కథని జనం నిర్మొహమాటంగా తిరస్కరించారు. దీంతో ఈ ప్రతికూల ఫలితం కాస్తా చంద్రముఖి 2కి కలిసి వచ్చింది. మనకు స్కంద సైతం బ్యాడ్ రిపోర్ట్స్ తోనూ సెలవుల పుణ్యమాని ఓ మోస్తరుగా లాగుతున్న సంగతి తెలిసిందే. ఏది ఏమైనా చూసిన సినిమాని తిరిగి స్పూఫ్ లాగా రీమేక్ చేసి చంద్రముఖికున్న పరువు పోయేలా తీసినా ఈ మాత్రం రిజల్ట్ దక్కడం పెద్ద షాక్. అయితే పి వాసు మూడో భాగం తీయకూడదని అభిమానులు కోరుకుంటున్నారు. ఇప్పటిదాకా వచ్చిన సిరీస్ లో చిన్న మార్పులు మినహాయించి క్లైమాక్స్ తో సహా మళ్ళీ మళ్ళీ ఒకటే కథను తెరకెక్కిస్తున్న ఈయన ఎన్ని పార్ట్స్ తీసినా సరే ఇదే రిపీట్ చేస్తారు తప్పించి కొత్తగా చూపించే ఛాన్స్ లేదు.




# రొటీన్ కథ కాదు

కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా నటించిన చిత్రం 'రూల్స్ రంజన్'. రత్నం కృష్ణ దర్శకుడు. నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి నిర్మించిన ఈ చిత్రానికి రింకు కుక్రెజ సహ నిర్మాత. ఈనెల 6న ఈ సినిమా రిలీజ్ కానున్న సందర్భంగా నాయిక నేహాశెట్టి మీడియాతో మాట్లాడుతూ, "డీజే టిల్లు' సక్సెస్ తర్వాత ఈ సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రావడం హ్యాపీగా ఉంది. ఇందులో నేను సన పాత్ర చేశాను. అయితే 'డీజే టిల్లు'లో రాధికలాగా ఇది స్వార్థపూరిత పాత్ర కాదు. తిరుపతికి చెందిన అమ్మాయి. చాలా సాహసవంతురాలు. ప్రపంచాన్ని అన్వేషించాలని కోరుకుంటుంది. చాలా గ్లామర్‌గా ఉంటుంది. భిన్నంగా ఉండే ఈ కథలో సంఘర్షణ, కామెడీ ఉంది. కానీ రొటీన్ అబ్బాయి-అమ్మాయిల కథ కాదు. ఇదొక ఆకర్షణీయమైన లవ్ థీమ్‌తో ఉంటుంది. కిరణ్ అబ్బవరం మంచి కోస్టార్. దర్శకుడు రత్నం కృష్ణకు మంచి క్లారిటీ ఉంది. సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని మంచి హిట్ చేస్తారని ఆశిస్తున్నాను'



# ధనుష్ రిస్కు తీసుకుంటే కష్టం

అందరూ డిసెంబర్ మూడో వారంలో సలార్, డుంకీ పోటీ మీదే దృష్టి పెడుతున్నారు కానీ దానికి ముందు వెనుకా ఇతర విషయాలు బోలెడున్నాయి. అదే నెల 15 ధనుష్ ప్యాన్ ఇండియా మూవీ కెప్టెన్ మిల్లర్ ని విడుదల చేస్తామని ఎప్పుడో ఆగస్ట్ లోనే ప్రకటించారు. అప్పటికి షారుఖ్ ఖాన్ వస్తున్న విషయం మాత్రమే కన్ఫర్మ్ అయ్యింది. బాలీవుడ్ మూవీ కాబట్టి దాన్ని పోటీగా పరిగణించాల్సిన అవసరం లేదని మిల్లర్ నిర్మాతలు భావించారు. కానీ ఇప్పుడు అనూహ్యంగా సలార్ వచ్చే చేరడంతో కేవలం వారం రోజుల వ్యవధిలో వీలైనంత రాబట్టుకోవడం అంత సులభంగా ఉండదు.ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు కానీ కొన్ని కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. అచ్చం ఇలాగే 2018 డిసెంబర్ లో ధనుష్ మారి 2 రిలీజ్ చేసినప్పుడు కాంపిటీషన్ లో షారుఖ్ ఖాన్ జీరో, యష్ కెజిఎఫ్ చాప్టర్ 1, మోహన్ లాల్ ఒడియన్, అక్వమెన్ ఉన్నాయి. అయినా సరే మారి 2 కమర్షియల్ గా మంచి విజయం సాధించింది. ఇప్పుడదే సీన్ రిపీట్ అవ్వొచ్చని మిల్లర్ ప్రొడ్యూసర్ల ధీమా. కాకపోతే అప్పుడు లేని ప్రభాస్ ఇప్పుడున్నాడు కాబట్టి డైనోసర్ ని తక్కువంచనా వేయడానికి లేదు. అందుకే తుది నిర్ణయం చాలా క్యాలికులేషన్ల మీద ఆధారపడి ఉంటుంది. ఒకవేళ ఢీ కొట్టాలని అనుకుంటే మాత్రం తమిళంలో ఏమో కానీ ఇతర భాషల్లో కెప్టెన్ మిల్లర్ కు కష్టాలు తప్పవు. బ్రిటిష్ బ్యాక్ డ్రాప్ లో అరుణ్ మాతేశ్వరన్ దర్శకత్వంలో రూపొందిన ఈ పీరియాడిక్ డ్రామాలో ప్రియాంకా అరుళ్ మోహన్ హీరోయిన్ కాగా శివరాజ్ కుమార్, సందీప్ కిషన్ కీలక పాత్రలు పోషించారు. టీజర్ చూశాక మంచి అంచనాలు ఏర్పడ్డాయి. షూటింగ్ అయిపోయి ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. సంక్రాంతి ఆప్షన్ చూశారు కానీ ధనుష్ భార్య ఐశ్వర్య దర్శకత్వంలో మామ రజనీకాంత్ లాల్ సలామ్ ఆల్రెడీ పొంగల్ ప్రకటన ఇచ్చింది కాబట్టి నో ఛాన్స్. ఫైనల్ గా ఏం డిసైడ్ అవుతారో చూడాలి.



# అరుదైన సినిమా



నవీన్ చంద్ర, స్వాతిరెడ్డి ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం 'మంత్ ఆఫ్ మధు'. శ్రీకాంత్ నాగోతి ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహించగా, యశ్వంత్ ములుకుట్ల క్రిషివ్ ప్రొడక్షన్స్, హ్యాండ్‌పిక్డ్ స్టోరీస్ బ్యానర్‌పై నిర్మించారు. సుమంత్ దామ సహ నిర్మాతగా, రఘువర్మ పేరూరి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఎం.ఎం కీరవాణి, హీరో సిద్ధు జొన్నలగడ్డ ముఖ్య అతిధులుగా హాజరైన ఈ ప్రీరిలీజ్ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, 'ఇది చాలా స్పెషల్ మూవీ. ఇలాంటి పాత్రలు, సినిమాలు అరుదుగా వస్తుంటాయి. దర్శకుడు శ్రీకాంత్‌తో వర్క్ చేయడం ఇది రెండోసారి. నేను ఈ పాత్ర చేస్తానని బలంగా నమ్మాడు' అని తెలిపారు.'ఈ సినిమాలో ప్రతి పాత్ర ఒక కంప్లీట్ సర్కిల్‌తో ఉంటూ గౌరవంతో ఉంటుంది. ఈ సినిమా చూసిన తర్వాత అందరూ పాత్రలనే గుర్తుపెట్టుకుంటారు. డైలాగులు గుర్తుంటాయి' అని స్వాతి రెడ్డి చెప్పారు. దర్శకుడు శ్రీకాంత్ నాగోతి మాట్లాడుతూ,'ఈ సినిమాని ప్యాషన్‌తో తీశాం. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. నిర్మాత యశ్వంత్ మాట్లాడుతూ,'సినిమా ఫలితంపై మేమంతా చాలా నమ్మకంతో ఉన్నాం' అని తెలిపారు. శ్రేయా మాట్లాడుతూ,'లీడ్ క్యారెక్టర్‌లో ఇది నా మొదటి సినిమా. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ప్రేమిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

Printed and Published and Owned by **K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **Phone No. 9491789892, RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**